తెలుగు దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 19 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 16




### భద్రకాళి చెరువు పూడికతీత పనులను వేగవంతం చేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



8 లో





### పేదల బియ్యం... పెద్దలకు ఆదాయం

వరుసగా కేసులు అవుతున్నా ఆగని దందా

# రేషన్... రీసైక్లింగ్

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ సూర్య, పేదల బియ్యం ... పెద్దలకు ఆదాయంగా మారింది. పేదలకు అందించే రేషన్ బియ్యం రెక్కలు కట్టుకుని ఎగిరిపోతున్నాయి. గత సంవత్సరం ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని కొందరు మిల్లర్లు అడ్డదారిలో అధిక ధరలకు విక్రయించి కోట్లు గడించారు. సీఎంఆర్ ఇచ్చేందుకు వారి వద్ద సరిపడా ధాన్యం నిల్వలు లేకపోవడం తో పేదలకు పంపిణీ చేసిన బియ్యం సేకరణ పై దృష్టి సారించారు. ప్రభుత్వం, పౌర సరఫరాల శాఖ చర్యల నుంచి తప్పించుకోవడానికి ఆ లెక్కలను సరి చూపేందుకు అడ్డదారి ఎంచుకుంటున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. అందులో భాగంగా ప్రతి నెలా రేషన్ డీలర్లు బియ్యం పంపిణీ చేయగానే మోపెడ్ లు, ఆటోల్లో మనుషులను ఏర్పాటు చేసుకొని కార్డుదారుల నుంచి కిలో కు 10 చొప్పున చెల్లిస్తూ కొనుగోలు చేస్తున్నారు. అర్థరాత్రి సమయంలో కొంత మంది మిల్లర్లకు అప్పగిస్తున్నారు. అంతేకాకుండా రేషన్ దుకాణాలు, లబ్దిదారుల నుంచి మిగతా 2లో..

---



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కని కలిసిన టీజీ క్యాబ్ చైర్మన్ రవీందర్ రావు



8 లో

### సంక్షేమ పథకాలు ప్రత్యేక శ్రద్ధతో అమలు చేస్తున్న

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది

ఏ సమస్యలు ఉన్న ప్రజలు తమను సంప్రదించవచ్చు

అధికారులు బాధ్యతారాహితంగా ప్రవర్తించినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలకు వెనకాడను

అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

ప్రజల నుంచి వినతులను స్వీకరించిన మంత్రి కొండా సురేఖ

2 లో



# రేషన్ .... రీసైక్లింగ్



మొదటి పేజీ తరువాయి..

పీడిఎస్ బియ్యం సేకరించి అదే బియ్యాన్ని సీఎంఆర్ అప్పగించే కొత్త గోనె సంచుల్లో నింపి లేబుల్ వేసి ప్రభుత్వానికి సరఫరా చేస్తూ లెక్కలను సరి చేస్తూ సీఎంఆర్ గా అప్పగిస్తున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. పేదలకు అందించే బియ్యాన్ని తక్కువ ధరకు కొని మళ్లీ ప్రభుత్వానికే ఎక్కువ ధరకు అమ్మే రైస్ రీసైక్లింగ్ దందా సాగుతున్న కొంత మంది అధికారులు, సిబ్బంది తీరు పైనా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విమర్శలు వ్యక్తం అవుతున్నా యి. ఉమ్మడి జిల్లాలో కొన్ని రోజుల క్రితం స్పెషల్ టీమ్, టాస్క్ ఫోర్స్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో సీఎంఆర్ నిల్వల్లో పీడిఎస్ రైస్ ఉందని తేలినట్లు సమాచారం. పీడిఎస్ రైస్ ను సీఎంఆర్ గా డెలవరీ చేసిన రైస్ మిల్లు యాజమాని ఎవరు అనేది కూడా తనిఖీ జరిపిన అధికారులు గుర్తించినట్లు తెలిసింది.

## పరీక్షల పై అనుమానాలు...

ఉమ్మడి జిల్లాలో రీ సైక్లింగ్ దందాను చూస్తుంటే పరీక్షలపై అనుమానాలు తలెత్తున్నాయి.మర ఆడించిన తరువాత పౌర సరఫరాల కోసం మిల్లులు ఇచ్చే బియ్యాన్ని పరీక్ష చేసి తీసుకోవాలి. దీనిని ఎంఐటి అంటారు. ఈ పరీక్షలో పాత బియ్యమైతే ఎల్లో కలర్ లో, తాజాగా మర ఆడించిన బియ్యమైతో అవకాడో గ్రీన్ కలర్ లోకి మారుతా యని రైతు సంఘాల నేతలు పేర్కొంటున్నారు. ఇలాంటి పరీక్షలు చేసిన తరువాతనే తాజాగా మర ఆడించిన బియ్యాన్ని పౌర సరఫరాలకు తీసుకోవాల్సి ఉంటుంది. బ్రోకెన్ రైస్ , తౌడు శాతం తదితర అంశాలు పరిశీలించాలి. ఈ పరీక్షలు చేస్తే ఆ ధాన్యం మిల్లింగ్ చేసిందా...! లేక రేషన్ బియ్యం సేకరిం చి సీఎంఆర్ పెట్టరా అనేది స్పష్టమవుతుందని వారు పేర్కొంటున్నారు. ఉమ్మడి జిల్లాలో రిసైకింగ్దందాను చూస్తుంటే ఈ పరీక్షల పై నా అనుమానాలు తలెత్తుతున్నాయి. నాణ్య మైన బియ్యాన్ని పక్కదారి పట్టించి, పాత రేషన్ బియ్యాన్ని అటూ ఇటూ రీ సైకిల్ చేస్తున్నారు.

# సంక్షేమ పథకాలు ప్రత్యేక శ్రద్ధతో అమలు చేస్తున్న

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం



**కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది**

**ఏ సమస్యలు ఉన్న ప్రజలు తమను సంప్రదించవచ్చు**

**అధికారులు బాధ్యతారహితంగా ప్రవర్తించినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలకు వెనకాడను**

**అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**ప్రజల నుంచి వినతులను స్వీకరించిన మంత్రి కొండా సురేఖ**

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి18 మేజర్ న్యూస్ (సూర్య): బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారంవరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ప్రజలు తమ సమస్యలు తీర్చాలని మంత్రి కొండా సురేఖ కు వినతి పత్రాలను సమర్పించారు. హన్మకొండ రామ్ నగర్ లో తమ నివాసంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వివిధ వర్గాల ప్రజలు రాంనగర్ లోని తమ నివాసానికి చేరుకుని తమ సమస్యలను మంత్రి కొండా సురేఖ కు విన్నవించారు. వారి సాధక బాధకాలను మంత్రి కొండా సురేఖ సహృదయంతో విని సంబంధిత పలువురు అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.ఇన్ని రోజులు సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను మంత్రి సురేఖ మందలించారు. మరోసారి బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించి



నట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలకు వెనకాడనని మంత్రి సురేఖ వారికి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, ఏ సమస్యలున్నా ప్రజలు తనను సంప్రదించవచ్చునని కొండా సురేఖ ప్రజలకు స్పష్టం చేశారు.సమస్యల పరిష్కారం దిశగా అధికారుల నుంచి సరైన స్పందన లేనిపక్షంలో తనకు తెలియజేయాలని వారికి సూచించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.బడుగు,బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నదని మంత్రి కొండా సురేఖ వారికి భరోసానిచ్చారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

## వేసవికి ముందే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్: గ్రామాల్లో త్రాగునీటి సమస్య తలెత్తకుండా వేసవి ముందే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం, హైదరాబాద్ నుండి వేసవిలో త్రాగునీరు, విద్యుత్ సమస్యలు రాకుండా చేపట్టాల్సిన చర్యలు, యాసంగిలో సాగునీరు, రైతు భరోసా, సంక్షేమ వసతి గృహాలు తనిఖీ ప్రజాపాలన కుటుంబ సర్వే దరకాస్తులు ఆన్ లైన్ తదితర అంశాలపై ఆయా శాఖల ముఖ్య కార్యదర్శులతో కలిపి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే వేసవికాలంలో త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది రాకుండా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. మంచి నీటి పైపులైన్స్ లీకేజీ లు.లేకుండా అరికట్టాలని అన్నారు. ఆర్ డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు. మంచినీటి కొరత వచ్చిన గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని తెలిపారు. యాసంగి పంటలకు సాగునీటి సమస్య రాకుండా ప్రాజెక్టులు, చెరువులల్లో నీటి లభ్యతను పరిశీలించాలని తెలిపారు. నిరంతరం తనికీలు నిర్భహిస్తూ అక్రమ నీటి వాడకాన్ని, నీటి వృధాను అరికట్టాలని స్పష్టం చేశారు. యూరియా కొరత లేకుండా చూడాలని



తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, న విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన సేవలు అందించాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్




అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని 53 సొసైటీల్లో యూరియా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. క్రమం తప్పక వ్యవసాయ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మంచినీటి కొరత వచ్చిన గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని, స్థానిక వనరులను గుర్తించాలని తెలిపారు. లీకేజీ లు అరికట్టాలని ఆదేశించారు. బుధవారం సాయంత్రం 3.30 గంటలకు ఐడిఓసి లో ఆర్ డబ్ల్యూ ఎస్, మిషన్ భగీరథ, విద్యుత్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని, సమగ్ర నివేదికలతో హాజరు కావాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్సూ ర్ నాయక్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నిర్మల, ఇరిగేషన్ ఈఈలు తిరుపతి, యాదగిరి, ఆర్డిఓ రవి తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వేలో పాల్గొనని వారికి మరో అవకాశం



కమలాపూర్ ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య : గతంలో జరిగిన కుల గణన సర్వేలో పాల్గొనని వారికి రాష్ట్ర ప్రభుత్వం మరొక అవకాశం కల్పించిందని మండల అభివృద్ధి అధికారి గుండె బాబు తెలిపారు. ఈ నెల 28 వ తేది లోపు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న కుల గణన సర్వేలో వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. కుల గణన సర్వేలో వివరాలు నమోదు చేసుకునే వారికోసం రాష్ట్ర ప్రభుత్వం మూడు విధాలుగా అవకాశాన్ని కల్పించిందన్నారు. ట్విసెటిటుత్పిఢభిఱజౌరి.జీ వెబ్సైట్ లో సర్వే దరఖాస్తు ఫారం ఉంటుందని ఆ ఫారం డౌన్లోడ్ చేసుకొని అందులో వివరాలు పొందుపరిచి యాజమాని సంతకం చేసి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇవ్వాలన్నారు. ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, పట్టాదారు పాసు బుక్ లతో నేరుగా మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి వచ్చి వివరాలు సమర్పించవలసి ఉంటుందని లేదా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ నంబర్ కి 04021111111 ఫోన్ చేసి కుల గణన సర్వేలో వివరాలు నమోదు చేసుకుంటామని కోరినట్లయితే ఎన్యుమ రేటర్లు నేరుగా ఇంటికి వచ్చి వివరాలు సేకరించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఉబుంటు టీం చేయూత



గీసుగొండ ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రానికి చెందిన వీరగొని కుమారస్వామి అనే నిరుపేద వ్యక్తి గత కొంత కాలంగా తీవ్ర గొంతు వ్యాధితో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న ఉబుం టు సేవా సంస్థ మానవత్వంతో స్పందించి రూ.5వేలు తక్షణసాయం పంపగా,అట్టి నగదును ఉబుంటు ప్రతినిధి, ప్రభుత్వ ఉపాధ్యాయులు కర్ణకంటి రాంమూర్తి బాధితుడికి అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉబుంటు సేవా సంస్థ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పేదరికం, అనారోగ్యం,విద్య అనే అంశాలకు సంబంధించి పలు సేవాకార్యక్రమాలు చేపట్టి సాయం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.

### పరిశ్రమలు, వ్యాపార రంగాల మహిళలకు

# వ్యక్తిగత రుణాలు అందిస్తాం

### ఎస్బిఐ రీజినల్ మేనేజర్ అబ్దుల్ రహీం

శాయంపేట, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ సూర్య : పరిశ్రమలు, వివిధ వ్యాపార రంగాలలో ఉన్న మహిళలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ ) బ్యాంక్ ద్వారా రుణాలను అందజేస్తామని ఎస్బిఐ రీజినల్ మేనేజర్ అబ్దుల్ రహీం అన్నారు. మండల కేంద్రంలో ని సురేఖ మండల సమాఖ్య కార్యాలయం సమావేశ మందిరంలో మంగళవారం పరకాల, శాయంపేట, నడికూడా మండలాల ఏపీఎంలకు, సీసీలకు, వివోఏల కు ఆర్థిక అక్షరాస్యతపై బ్యాంకు లింకేజీ డిపిఎం దాస్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ మేనేజర్ అబ్దుల్ రహీం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం మా యొక్క ఎస్బిఐ బ్యాంక్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, మహిళా సంఘాల సభ్యులు బ్యాంకు లింకేజీ రుణాలు తీసుకుని ఇలాంటి బకాయిలు లేకుండా చెల్లించి మరల రుణం పొందవచ్చు అని తెలిపారు. ఎస్బిఐ బ్యాంకులో ఖాతా ఉన్న





ప్రతి ఒక్కరూ ప్రమాద బీమా ప్రీమియం చెల్లించి 10 లక్షల నుంచి 40 లక్షల వరకు లబ్ధి పొందవచ్చని అన్నారు. మహిళా సంఘాలలో ఉన్న మహిళలకు తమ వ్యాపారాలు అభివృద్ధి కోసం వ్యక్తిగత రుణాలను కూడా అందజేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఆర్థిక సంవత్సరంలో బ్యాంకులు లింకేజీ లక్ష్యలతో 100% టార్గెట్ చేసిన ఉత్తమ ఏపీఎంలకు, సీసీలకు, వివోఏలను అభినందించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా శాయంపేట గ్రామం నుండి మహిళా సంఘాల రుణాలతో ప్రముఖ వ్యాపారవేత్తగా ఎదిగి ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న మండల కేంద్రానికి చెందిన దాసరి కల్పనలు ఆర్ఎం అబ్దుల్ రహీం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ మేనేజర్లు రాజేష్, శ్రీనివాస్, ఫీల్ ఆఫీసర్ అనంత రమణాచారి, బ్యాంకు లింకేజీ ఏపిఎం రాజు, శాయంపేట ఏపీఎం శ్రీధర్ రెడ్డి, పరకాల ఏపిఎం క్రాంతి, నడి కూడా ఏపిఎం రమాదేవి, సీసీలు కేదారి విజయ్ కుమార్, ప్రభాకర్, హేమలత, రాజు, కుమారస్వామి, మూడు మండలాల ఏవోఏలు పాల్గొన్నారు.

### ఇంటి పన్ను వంద శాతం వసూలు చేయాలి

### త్రాగు నీటిని వృధా చేయవద్దు

### డిఎల్ పివో వెంకట్ రెడ్డి

స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 18,మేజర్ న్యూస్(సూర్య): మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఇంటి పన్ను 100 శాతం వసూలు చేయాలని డిఎల్ పీవో వెంకట్ రెడ్డి తెలిపారు.మంగళవారం జనగామ జిల్లా ఇప్పగూడెం గ్రామంలో ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో తాగు నీటి ఎద్దడి ఏర్పడకుండా ఉండాలంటే ప్రజలు తాగు నీటిని వృధా చేయవద్దని అన్నారు. అదేవిధంగా వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండాలంటే జీపీ సిబ్బంది గ్రామంలో చెత్త చెదారం లేకుండా చూడాలని దోమలు వ్యాప్తి చెందకుండా



డ్రైనేజి కాలువలు శుభ్రంగా ఉండడానికి ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. తడి ,పొడి చెత్తను వేరు చేసి సిగ్రిగేషన్ షెడ్డులో వేసి వర్మిని అభివృద్ధి చేసుకోవాలని పేర్కొన్నారు. వర్మిని నర్సరీలలోని మొక్కలకు ఉపయోగించుకోవాలని మిగిలిన దానిని రైతులకు విక్రయించి గ్రామ పంచాయతీ ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. ఈ నెలాఖరు వరకు ఇంటి పనులు వంద శాతం వసూలు చేయాలని అందుకు గ్రామస్తులు సహకరించాలని తెలియజేశారు.

# వెంకటాపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో 100 పడకల సౌకర్యం కల్పించాలి

### కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో అవసరమైన వైద్య సిబ్బందిని, పరికరాలను ఏర్పాటు చేయాలి

### ఆసుపత్రి ఆవరణంలో వెయిటింగ్ హాల్ నిర్మించాలి

వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 18 సూర్య మేజర్ న్యూస్ : బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భద్రాచలం నియోజకవర్గం అదనపు ఇంచార్జ్ తడికెల శివకుమార్ న్యూస్ వెంకటాపురం: వెంకటాపురం మండలంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ని బహుజన్ సమాజ్ పార్టీ నాయకత్వం మంగళవారం సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు భద్రాచల నియోజకవర్గ అదనపు ఇన్చార్జి తడికెల శివకుమార్ మాట్లాడుతూ వెంకటాపురం మండలంలోని సిహెచ్ సి సెంటర్ లో అనేక సమస్యలు ఉన్నాయని ప్రభుత్వం వెంటనే





వాటిని పరిష్కారం చేయాలని అన్నారు. ఆసుపత్రిలో పిల్లల డాక్టర్ లేక సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి ఇక్కడ నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. డయాలసిస్ సెంటర్, గైనకాలజిస్ట్ డాక్టర్, అనస్థీషియా వైద్యులు లేరని తెలిపారు. వైద్యం సిబ్బంది కొరత కారణంగా నాణ్యమైన వైద్యం అందడం లేదని అన్నారు. అంతే కాకుండా హాస్పటల్లో ఉన్న బెడ్లని రిపేర్ చేయాలని బెడ్ షీట్లు పిల్లో లు కొత్తవి ఏర్పాటు చేయాలని అన్నారు. అదనపు స్వీపర్స్, ఎంఎన్ఓ, సెక్యూరిటీ గార్డు అదనపు ల్యాబ్ టెక్నీషియన్స్ కూడా ఇక్కడ అవసరం ఉందని పేర్కొన్నారు. తక్షణమే సీహెచ్ సి ఆసుపత్రికి కావలసినటువంటి సిబ్బందిని పరికరాలని ప్రభుత్వం నియమించాలని డిమాండ్ చేశారు. లేనియెడల కచ్చితంగా ప్రజలను ఐక్యం చేసి ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండ చరణ్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు కుమ్మరి రాంబాబు, వెంకటాపురం మండల అధ్యక్షులు సొల్లేటి గణేష్ చారి, వెంకటాపురం మండల ప్రధాన కార్యదర్శి బొల్లె సతీష్, పార్టీ సీనియర్ నాయకులు సువ్వ వెంకటేష్, ఎన్నమల్ల నారాయణ మూర్తి, తాటి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలి

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా కొనసాగించాలి**

**రైతు భరోసాపై గ్రీవెన్స్ సెల్ ను జిల్లాల్లో ఏర్పాటు చేయాలి**

**ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి**

**వేసవిలో తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి**

**ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్**





జనగామ అర్బన్, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ప్రభుత్వ కార్యక్రమాలపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడి యో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.తాగునీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు, విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధృవీకరణ, రైతు భరోసా పథకాల అమలుపై ముఖ్య కార్యదర్శి సుదీర్ఘంగా చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. విద్యుత్ పై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గత సంవత్సరం మార్చి నెలలో వచ్చిన అత్యధిక విద్యుత్ డిమాండ్ 15 వేల 623 మెగా వాట్లు కాగా ప్రస్తుతం ఫిబ్రవరి మాసంలోనే వస్తుందని తెలిపారు. 17 వేల మెగా వాట్ల ఎక్కువ డిమాండ్ వచ్చిన సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు జరిగాయని సీఎస్ తెలిపారు. వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగాలని, అవస రమైన మేర విద్యుత్తు అందుబాటులో ఉన్నందున ఎక్కడ ఎటువంటి లోటు రావడానికి వీలు లేదని సిఎస్ సూచించారు.సబ్ స్టేషన్ వారిగా అదనపు విద్యుత్ పంపిణీ తట్టుకునేలా నూతన విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ ల ఏర్పాటు పనులను ఫిబ్రవరి నెల వరకు పూర్తవుతున్నాయని సీఎస్ పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా అంశంలో స్థానికంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సి.ఎస్ కలెక్టర్లకు సూచించారు. ఫీడర్ల వద్ద సమస్యతో గత సంవత్సరం కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని, ఈ సంవత్సరం ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాలని అన్నారు.మిషన్ భగీరథ, పట్టణాలలో అమృత్ క్రింద చేపట్టిన త్రాగు నీటి స్కీం, ఇతర త్రాగు నీటి స్కీంలకు, ఆసుపత్రులకు, వ్యవసాయ ఫీడర్లకు నిరంతరాయ సరఫరా ఉండే విధంగా ప్రత్యేకంగా పరిరక్షించాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని సబ్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేస్తూ, అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలని సిఎస్ అన్నారు. రైతు భరోసా విషయంలో వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా పథకం అమలుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఇప్పటి వరకు 3 ఎకరాల వరకు రైతులకు ఎకరానికి 12 వేల రూపాయలు చొప్పున పెట్టుబడి సహాయం అందిందని, 63 శాతం పట్టాదారులు సహాయం పొందారని అన్నారు. యాసంగి పంటకు అవసరమైన ఎరువులు సంపూర్ణంగా అందుబాటులో ఉన్నాయని, జిల్లాల్లో ప్రతి మండలంలో అవసరమైన ఎరువుల స్టాక్ ఉండే విధంగా కలెక్టర్ పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా అవసరం ఉంటే వెంటనే సంప్రదించాలని, ఎక్కడైనా ప్యాక్ (పిఎసిఎస్) దగ్గర స్టాక్ లేకపోతే వెంటనే స్టాక్ అందించేలా చూడాలని తెలిపారు.యాసంగి సాగు నీటి సరఫరా గురించి ఆన్, ఆఫ్ విధానంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం సాగు నీరు రైతులకు అందాలని, ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవాలని అన్నారు. ఎస్సారెస్పీ సాగు నీరు అందే కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్ సూర్యాపేట, మహబూబాద్ జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి రాబోయే మూడు వారాలపాటు అప్రమత్తంగా ఉంటూ పంటలు కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు.వేసవి కాలంలో తాగునీటి సరఫరాపై మిషన్ భగీరథ ద్వారా 25 వేల హాబిటేషన్స్ కు తాగునీటి సరఫరా చేస్తున్నామని అన్నారు. రాబోయే వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు ఎట్టి పరిస్థితుల్లో రావద్దని అన్నారు. మిషన్ భగీరథ గ్రిడ్ నీటి సరఫరా కోసం సోర్స్ వద్ద అవసరమైన నీటి నిల్వలు ఉండేలా నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని తెలిపారు.మిషన్ భగీరథ ఇబ్బందులు ఉన్న గ్రామాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. గతంలో ఉన్న నీటి సరఫరా స్కీములు, పంప్ సెట్ ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని, అవసరమైతే ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకోవాలని అన్నారు.జిల్లాల్లో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలో సంక్షేమ వసతి గృహాలు, కస్తూర్బా గాంధీ విద్యాలయాలను నిరంతరం తనిఖీ చేస్తూ అక్కడ విద్యార్థులకు అవసరమైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల తనిఖీల్లో ఎదురయ్యే అనుభవాలపై నివేదిక అందించాలని సిఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగానికి, తాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో విద్యుత్ వినియోగంపై అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు.రైతు భరోసా పథకం కింద ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని, రేషన్ కార్డుల కొరకు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి శాసనమండలి సభ్యుల ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసిన వెంటనే అర్హులైన వారందరికీ అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో మొత్తం 33 బీసీ సంక్షేమ పాఠశాలలు, 12 కేజీబీవీలు, 21 ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 8, 9, 10వ తరగతుల విద్యార్థులతో కమిటీలు వేశామన్నారు. ఆహారం విషయంలో వడ్డించే ముందు రుచి చూసి విద్యార్థులకు అందిస్తున్నామని, నిత్యం అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి, ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నామని, డైట్ ఛార్జీలు పెరగడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందుతుందని, ఎక్కడా కూడా ఎలాంటి పొరపాట్లు జరిగినా సహించేది లేదని స్పష్టం చేశామని, అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో బాలికలకు గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, అలాగే పలు చట్టాల మీద అవగాహన కల్పిస్తున్నామని కలెక్టర్ సీఎస్ కు వివరించారు. వీసీ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమీక్షించి, దిశానిర్దేశం చేశారు. తాగు, సాగు నీటి సరఫరాకు యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని, సరిపడా ఎరువులను అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతిరోజూ తాగు, సాగు నీటి సరఫరా వివరాల నివేదికను సమర్పించాలని స్పష్టం చేశారు. సమావేశంలో డీఏఓ రామారావు నాయక్, డీఎం సిఎస్ హాతిరాం, మిషన్ భగీరథ ఈఈ శ్రీకాంత్, విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, మండలాల ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రివిజనిస్ట్ పార్టీల విధానాలను ప్రతిఘటించండి

**సూర్యం గౌని ఐలయ్య విమర్శలను తిప్పి కొట్టండి**

**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తొర్రూర్ డివిజన్**

**కార్యదర్శి ఆలకుంట్ల సాయన్న పిలుపు**



తొర్రూర్ ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ (సూర్య) : భారతదేశంలో నూతన ప్రజాస్వామ్య విప్లవం వర్ధిల్లాలంటూ మార్క్సిజం లేని నిజం మావో ఆలోచనల విధానాన్ని ముందుకు తీసుకుపోవాలని లక్ష్యంతో సిపి ఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పనిచేస్తుందని తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయన్న అన్నారు. మంగళవారం తొర్రూర్ లో పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, 1968 సిపిఎం నుండి విప్లవకారులు విడిపోయిన నాటి నుండి రివిజనిస్టులకు వ్యతిరేకంగా పోరాడుతూ ఆదివాసులు తమ త్యాగాలతో తమ నెత్తుటి దారులతో నిర్మించిన ఉద్యమం కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి నుండి ఈ ప్రాంత ఉద్యమం ఎరిపెక్కిందని ఆయన తెలిపారు. ఆనాటి ఉద్యమ కెరటాలు కామ్రేడ్ పాలడుగు,కృష్ణ కామ్రేడ్ జానకి రామ్ రెడ్డి అలియాస్ మంగన్న కామ్రేడ్ నారాయణ (కర్నూలు )విద్యార్థి ధ్రువతార శ్రీపాద శ్రీహరి దొరన్న ఎల్లన్న బేబక్క బూర్క పెద్ద వెంకటయ్య గొగ్గల్ల లక్ష్మయ్య ముస్మి అమరులు మురళి గణేష్ సుజాత కుమార్ వెంకన్న పెనక వెంకన్న చీరాల లాంటి అనేకమంది అమరులు నిర్మించిన విప్లవద్యమం అన్నారు. వీరంతా ఫాసిస్టు నిర్బంధాన్ని ఎదురించి తమ ప్రాణాలు వడ్డారని,రివిజనిస్ట్ విధానానికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని నిర్మించి వేలాది ఎకరాల పోడు భూములను ఆదివాసిలకు పంచి పెట్టారన్నారు. సిపి రిపొందించిన గోదావరి లోయ ప్రతిఘటన రాజకీయాలకు వన్నె తెచ్చి విప్లవ కేంద్రంగా పాకాల కొత్తగూడం సెంటర్లో , హైదరాబాదు నగరంలో,ఆఫీసును నిర్మాణానికి పూడుపోసుకున్నది ఈనాడు పాకాల కొత్తగూడం పార్టీ కార్యాలన్నీ తమ ఆఫీసు అని, సూర్యం గౌని ఐలయ్య , హైదరాబాదులో ఉన్న ఆఫీసును గోవర్ధన్ ఎం శ్రీనివాస్ మాదని చెప్పుకోవడం సిగ్గుచేటు విషయమని, సాయన్న పేర్కొన్నారు. గత కొంతకాలంగా, సిపి ఐఎంఎల్ న్యూడెమోక్రసీ సిద్ధాంతాలకు త్రిలోద కాలు ఇచ్చి, మార్క్సిజం లేని నిజానికి, వ్యతిరేకంగా పనిచేస్తున్న రివిజనిస్ట్ నాయకుల విధానాలను ప్రజలు ప్రతిఘటించాలని ఆయన పిలుపునిచ్చారు. కొంతమంది స్వార్థపరులు స్వలాభం కోసం కమ్యూనిస్టు సిద్ధాంతాలను తుంగలో తొక్కి వ్యక్తిగత అవసరాల కోసం పనిచేస్తూ, ఆదివాసీల హక్కులను ఆదివాసులపై జరుగుతున్న నిర్బంధాన్ని అక్రమ కేసులను వ్యతిరేకించకుండా, ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పై తప్పుడు విమర్శలు చేస్తున్న రివిజనిస్ట్ పార్టీలకు, ప్రజలు స్వస్తి బుద్ధి చెప్పాలని ఆయన తెలిపారు. భారతదేశంలో నూతన ప్రజాస్వామ్య విప్లవం, మూలంగానే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరునని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కావున ప్రజలు విద్యార్థుల మేధావులు ప్రజాస్వామ్యక వాదులు నూతన ప్రజాస్వామ్య విప్లవం వైపు, రావాలని ఆయన పిలుపునిచ్చారు.



**కోటగుళ్లలో ఈజీఎస్ ఆధ్వర్యంలో**

# పారిశుద్ధ్య పనులు

**పనులను పర్యవేక్షించిన ఎంపీడీవో ఎల్ భాస్కర్**

గణపురం రూరల్ ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఈనెల 26న శివరాత్రి పర్వదినం సందర్భంగా నిర్వహించనున్న శివ కళ్యాణ మహోత్సవానికి ఆలయం ముస్తాబవుతుంది. ఇందులో భాగంగా ఈజీఎస్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా పారిశుద్ధ్య పనులు పిచ్చి చెట్ల తొలగింపు కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సందర్భంగా గణపురం ఎంపీడీవో ఎల్ భాస్కర్ మంగళవారం ఆలయ ప్రాంగణంలో ఈజీఎస్ కూలీలు చేస్తున్న పనులను పర్యవేక్షించారు. శివరాత్రి పర్వదినానికి తక్కువ సమయం ఉండడం వల్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఎంపీడీవో అన్నారు. శివరాత్రి మహోత్సవాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్ ఫీల్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి తదితరులు ఉన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యాచరణ రూపొందించాలి

**-యూరియా కొరత లేకుండా చూడాలి**

**-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**-కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18,మేజర్ న్యూస్ (సూర్య ): రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ముఖ్య కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా,యూరియా కొరత, రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని,ఈ నేపథ్యంలో యూరియా కొరత




లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.మొదటి అంతస్తు లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీర బ్రహ్మచారి, జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ హాజరయ్యారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని , విద్యుత్ వినియోగంపై అధికారులతో సమీక్షిస్తూ అవసరమైన చర్యలు, రైతు భరోసా పథకం క్రింద అర్హులైన అందరికీ పథకం అందించే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని, రేషన్ కార్డుల కొరకు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి శాసనమండలి సభ్యుల ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసిన వెంటనే అర్హులైన వారందరికీ అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో కార్యచరణ ప్రణాళిక ప్రకారం అన్ని చర్యలు చేపట్టాలని, సంబంధిత అధికారులకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో జెడ్పి సీఈవో పురుషోత్తం, ఎలక్ట్రిసిటీ ఎస్సిఈ నరేష్ కుమార్, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డీఈవో విజయనిర్మల, డిపిఓ హరిప్రసాద్, నీటి పారుదల, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**రైతు భరోసా పై గ్రీవెన్స్ సెల్ ను జిల్లాలలో ఏర్పాటు చేయాలి**

**ఎన్నికల కోడ్ తర్వాత రేషన్ కార్డుల పంపిణీ కి సన్నద్ధం కావాలి**

**ప్రభుత్వ కార్యక్రమాల అమలు పై**

**కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షించిన సిఎస్**

హనుమకొండ, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ప్రభుత్వ కార్యక్రమాల పై రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య, వివిధ శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు. త్రాగు నీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు , డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధ్రువీకరణ, రైతు భరోసా పథకాల అమలు పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సుదీర్ఘంగా చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. విద్యుత్ పై ఈరాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ గత సంవత్సరం మార్చి నెలలో వచ్చిన అత్యధిక విద్యుత్ డిమాండ్ 15 వేల 623 మెగా వాట్లు ప్రస్తుతం ఫిబ్రవరి మాసంలోనే వస్తుందని అన్నారు. 17 వేల మెగా వాట్ల పీక్ డిమాండ్ వచ్చిన సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు జరిగాయని సీఎస్ తెలిపారు. వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగాలని, అవసరమైన మేర విద్యుత్తు అందుబాటులో ఉన్నందున ఎక్కడ ఎటువంటి లోటు రావడానికి వీలు లేదని సిఎస్ పేర్కొన్నారు.సబ్ స్టేషన్ వారిగా అదనపు విద్యుత్ పంపిణీ తట్టుకునేలా నూతన విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ ల ఏర్పాటు పనులను ఫిబ్రవరి నెల వరకు పూర్తవుతున్నాయని సీఎస్ పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా అంశంలో స్థానికంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని, డిమాండ్



మేరకు విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సి.ఎస్ కలెక్టర్లకు సూచించారు. ఫీడర్ల వద్ద సమస్యతో గత సంవత్సరం కొన్ని ఇబ్బందులు ఎదుర య్యాయని,ఈ సంవత్సరం ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాలని అన్నారు. విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1912 కి తెలియజేయాలన్నారు. మిషన్ భగీరథ, పట్టణాలలో అమృత్ క్రింద చేపట్టిన త్రాగు నీటి స్కీం, ఇతర త్రాగు నీటి స్కీంలకు, ఆసుపత్రులకు, వ్యవసాయ ఫీడర్లకు నిరంతరాయ సరఫరా ఉండే విధంగా ప్రత్యేకంగా పరిరక్షించాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని సబ్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేస్తూ, అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలని సి ఎస్ అన్నారు. వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా పై ఈసిఎస్ శాంతి కుమారి సమీక్షిస్తూ మిషన్ భగీరథ ద్వారా 25 వేల హాబిటేషన్స్ కు త్రాగు నీటి సరఫరా చేస్తున్నామని అన్నారు. రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు ఎట్టి పరిస్థితుల్లో రావద్దని అన్నారు. మిషన్ భగీరథ గ్రిడ్ నీటి సరఫరా కోసం సోర్స్ వద్ద అవసరమైన నీటి నిల్వలు ఉండేలా నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ ఇబ్బందులు ఉన్న గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. గతంలో ఉన్న నీటి సరఫరా స్కీములు, పంప్ సెట్ ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని, అవసరమైతే ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకొవాలని తెలిపారు. జిల్లాలో నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. రేషన్



కార్డు వెరిఫికేషన్ పై సీఎస్ శాంతి కుమారి సమీక్షిస్తూ ప్రజా పాలన అర్జీలు, గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిశీలించి రేషన్ కార్డులు జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు మరొకసారి మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిఎస్ తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ లేని ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ , మహబూబ్ నగర్ జిల్లాలలో నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మిగిలిన జిల్లాలో కొత్త కార్డుల జారీ చేయాలని అన్నారు. రేషన్ కార్డులో స్క్రూటినీ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందేలా చూడాలని సిఎస్ తెలిపారు. జిల్లాలలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలో సంక్షేమ హాస్టల్స్, కస్తూర్బా గాంధీ విద్యాలయాలను నిరంతరం తనిఖీ చేస్తూ అక్కడ విద్యార్థులకు అవసరమైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో తనిఖీలలో ఎదురయ్యే అనుభవాల పై నివేదిక అందించాలని సి ఎస్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సమస్య లేదని, సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా చేతిపంపులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని డివిజన్లకు ధర్మసాగర్ నుండి నీటి సరఫరాను చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 24 నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. డివిజన్లలో అదనంగా 21 నీటి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయనున్నట్లు తెలిపారు.సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పంటను ధ్వంసం చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**నాకు దాదాపు 2.60 లక్షల పంట నష్టం జరిగింది**

**రైతు రాజుకు న్యాయం జరిగేవరకు అండగా ఉంటాం**

**అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయాలి**

**అక్కపల్లి గూడెం బాధిత రైతు, గ్రామస్తుల డిమాండ్**

స్టేషన్ ఘనపూర్,ఫిబ్రవరి18, మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం అక్కపల్లి గూడెం గ్రామానికి చెందిన యార రాజు అనే రైతు పంటను అదే గ్రామానికి చెందిన పగిడిపల్లి ఎల్లయ్య అనే వ్యక్తి ఈనెల 13 రాత్రి ధ్వంసం చేయడం జరిగిందని అధికారులు వెంటనే స్పందించి అతనిపై చర్యలు తీసుకోవాలని బాధిత రైతు,గ్రామస్తులు మంగళవారం డిమాండ్ చేశారు. బాధిత రైతు రాజు మాట్లాడుతూ తాము గత నాలుగు సంవత్సరాల క్రితం పగిడిపల్లి గోపయ్య కు చెందిన సర్వే నెంబర్ 404 లో ఒక ఎకరం,405 లో మూడు ఎకరాలు 15 లక్షలకు ఎకరం చొప్పున మొత్తం నాలుగు ఎకరాలు కొనుగోలు చేయడం జరిగింది.తాను కొనుగోలు చేసే సమయంలో ఎల్లయ్య ప్రత్యక్ష సాక్షిగా ఉన్నాడని అతని సమక్షంలోనే భూమిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు.అంతకు మునుపు ఆ భూమి విషయంలో గోపయ్యకు పగిడిపల్లి ఎల్లయ్యకు మధ్య గొడవ ఉండడంతో గొడవలు సద్దుమణిగిన తరువాతనే తాము కొనుగోలు చేసి పూర్తి డబ్బులు చెల్లించడం జరిగిందన్నారు. ఆతరువాత గోపయ్య బ్రతికి ఉన్నన్ని రోజులు ఎల్లయ్య భూమి విషయం లేవనెత్తలేదని అతను చనిపోయిన తరువాత సర్వే నెంబర్ 405 లో తనకు 30 గుంటల భూమి రావాలని తమతో గొడవలు పడుతుండగా ఎటువంటి గొడవలు తలెత్తకుండా ఎవరి కాస్తులో వారు ఉండే విధంగా 10 వ నెల 2022 లో ఎల్లయ్యకు పగిడిపల్లి గోపయ్య భార్యచంద్ర కళల మధ్య పెద్దమనుషుల సమక్షంలో ఒప్పంద పత్రం రాయించడం జరిగిందని పేర్కొన్నారు.తాను భూమిని దున్నేటప్పుడు గాని విత్తనాలు వేసే టప్పుడు గాని అభ్యంతరం చెప్పని ఎల్లయ్య తన చేతికొచ్చిన



పంట ధ్వంసం చేశాడని రాజు వాపోయారు.ఎల్లయ్య చేసిన ఈ చర్య వల్ల తనకు దాదాపు 2.60 లక్షలు నష్టం వాటిల్లిందని బాధిత రైతు బోరున విలపించాడు.అతని వల్ల తమకు ప్రాణ భయం ఉందని తమ జీవనాధారమైన పంటను నష్టపరిచిన అతనిపై చట్ట పర చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి తనకు న్యాయం చేయాలని రాజు కోరారు.బాదిత రైతుకు న్యాయం జరిగే వరకు తాము పోరాడుతామని గ్రామస్తులు తెలిపారు.

## పంటను ధ్వంసం చేయడం హత్యతో సమానం... గ్రామస్తుడు యార సోమిరెడ్డి

ఎల్లయ్యకు భూమి రావాలంటే లీగల్ గా వెళ్ళాలి కానీ పంటను ధ్వంసం చేయడం హత్యతో సమానం. ఇప్పగూడెం శివారున సర్వే నెంబర్ 1376 లో అతను కొనుగోలు చేసిన మూడు ఎకరాల భూమి కిరికిరిలో ఉంది. సర్వే నెంబర్ 405 లో గల భూమి విషయంలో ఎటువంటి కిరికిరి లేదు.ఏదైనా ఉంటే పంటను కోసిన తరువాత పెద్దమనుషుల మధ్య మాట్లాడాలి. కక్షపూరితంగానే రాజుకు చేతికి వచ్చిన పంటను ఎల్లయ్య ధ్వంసం చేశాడు.





## భూమి కొనమని ఎల్లయ్యను అడిగాము..గ్రామస్తుడు యార కొమురెల్లి

రైతు రాజు గోపయ్య భూమిని కొనుగోలు చేయక ముందే ఎల్లయ్యను కొనమని అడిగాము అతను కొనుగోలు చేయనని అన్నాడు.రాజు కొని కాస్తులో ఉండి నాలుగు సంవత్సరాలు గడుస్తుండగా ఊసరవెల్లి రంగులు మర్చినట్లు ఇప్పుడు ఎల్లయ్య తనకు రెండు ఎకరాల రావాలని గొడవ చేస్తూ చేతికి వచ్చిన పంటను నష్టం చేయడం సరికాదు. ఎల్లయ్య మా ఊరికి ఆడిబిడ్డ లాంటి వాడనుకున్నాము. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడితే గ్రామస్తులం ఊరుకోం..

## ఎల్లయ్య చేసిన పని దుర్మార్గమైనది.. గ్రామస్తుడు మేడిద భూపాల్

పగిడిపల్లి గోపయ్య వద్ద యార రాజు నాలుగు ఎకరాల భూమిని కొనుగోలు చేయడం వాస్తవమే పగిడిపల్లి ఎల్లయ్య అలాగే పెద్దమనుషుల సమక్షంలో భూమిని కొనుగోలు చేయడం జరిగింది.కక్ష పూరితంగానే పంటను నష్టం చేశాడు ఎల్లయ్య చేసిన దుర్మార్గమైన పనికి అతనిని అలాగే దున్నిన ట్రాక్టర్ ను డ్రైవర్ పై అధికారుల వెంటనే చర్యలు తీసుకోవాలి.





## అధికారులు ఎల్లయ్యపైచర్యలు తీసుకోవాలి ఇప్పగూడెం గ్రామ రైతు లింగనబోయిన ఎర్రన

సర్వే నెంబర్ 405 లోని మూడు ఎకరాల భూమిని పడిగిపల్లి ఎల్లయ్య సమక్షంలోనే గోపయ్య రాజుకు అమ్మాడు. అప్పుడు తనకు భూమి రావాలని ఎల్లయ్య ఎందుకు అడగలేదు.ఎవరి భూమి వారికే హద్దులతో ఉన్నది అతను కావాలనే రాజు భూమిలో చేతికి వచ్చిన పంటను ధ్వంసం చేశాడు. అధికారులు వెంటనే స్పందించి ఎల్లయ్యపై చర్యలు తీసుకోవాలి.

# నీళ్లు వస్తాయని తెలిసి మొసలి కన్నీరు ఎందుకు...?

### కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు పెద్దపీట

### గండ్ర సత్తన్న రైతు పక్షపాతి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్

టేకుమట్ల ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఇటీవల ఉన్నతాధికారులతో చర్చించి చలివాగు, మానేరు వాగులలో నీటిని విడుదల చేస్తున్నాడని తెలుసుకున్న భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి సోమవారం టేకుమట్ల మండలంలోని రామకృష్ణాపూర్ ( వి)గుమ్మడవెల్లి మధ్య గల చలివాగు చెక్ డ్యామ్ ను పరిశీలించడం విడ్డూరంగా ఉందని, నీళ్లు వస్తాయని తెలిసి ఈ ప్రాంత రైతుల పట్ల మొసలి కన్నీరు  కార్చడం ఎందుకని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ మాట్లాడుతూ భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి ప్రభుత్వ హాయంలో ఈ ప్రాంతం నుంచి వందలాది ఇసుక లారీలను పట్టణాలకు తరలించి సొమ్ము చేసుకున్నాడని, ప్రస్తుత యాసంగి సీజన్లో చలివాగు మానేరు వాగు పరివాహక ప్రాంత రైతుల పంట పొలాలకు నీరు అందించడం కోసం ఎగువన ఉన్న నియోజకవర్గా లు వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి లతో నీరు విడుదల కోసం భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు సంప్రదింపులు చేసి నీరు విడుదలకు ఒప్పందం కుదురుచారని, అట్టి విషయం తెలుసుకున్న భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి చలువాగు పరిశీలన పేరుతో రైతు పక్షపాతి అయిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర  సత్యనారాయణరావును అవాక్కులు, చెవాక్కు లతో విమర్శించడం సరి అయినది కాదని, గత





ప్రభుత్వ హయాంలో రైతులు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని, ప్రతిపక్ష హోదాలో ఉండి టేకుమట్ల ప్రాంత రైతులు ఇద్దరు ఆత్మహత్య చేసుకుంటే వారికి కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీతో మాట్లాడి ఒక్కొక్కరికి 50 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించి ఆదుకున్న మహా గొప్ప వ్యక్తి అని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతు రుణమాఫీ విడతలవారీగా వేశారని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెండు లక్షల లోపు రైతు రుణం ఉన్న రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా 21 వేల కోట్ల రూపాయలను రైతులకు అందించిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి దక్కిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ కొనియాడారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఆరు గ్యారెంటీలను అర్హులైన వారికి అందరికీ అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని, అసత్యపు ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులకు గత ఎన్నికలలో ప్రజలు సరియైన గుణపాఠం  చెప్పిన వాళ్ల తీరు మారడం లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అర్హులైన రైతులకు, సాగులో ఉన్న భూములకు రైతు భరోసా అందిస్తూ నిజమైన ప్రజాపాలనకు నిలువెత్తు సాక్ష్యంగా రైతులకు పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షులు మాదం కొమరయ్య, మండల ప్రధాన కార్యదర్శి బండి రవీందర్, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొల్లికొండ రాజయ్య, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనుమరుగుల సంపత్, మండల నాయకులు తోటగట్టయ్య, పోలు  దాసరి రాజేశం , సంగి రవి బిక్కినేని సంపత్ రావు, వంగ నరేష్, కోరే చందు, కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల టౌన్ అధ్యక్షులు పెరుమల్ల క్రాంతి గౌడ్, గ్రామ శాఖ ల అధ్యక్షులు గొల్లపల్లి వెంకటేశ్వర్లు, అల్లం ఓదెలు, గజ్జి రమేష్, పంజాల రవి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వైనాల యశ్వంత్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొలుగూరి అనిల్, నాయకులు పండుగ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

### ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన పుల్ల నాగరాజు కి

### ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆర్థిక సహాయం

### తీన్మార్ మల్లన్నకు కృతజ్ఞతలు తెలిపిన పుల్ల నాగరాజు



కమలాపూర్ ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య :కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన పుల్ల నాగరాజు అనే యువకుడికి ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరగడంతో తీన్మార్ మల్లన్న టీం సోషల్ మీడియా ఇంచార్జి కొలుగూరి ప్రవీణ్ కుమార్, తీన్మార్ మల్లన్న కు ఫోన్ ద్వారా సమాచారం అందించడంతో వీడియో కాల్ ద్వారా పుల్ల నాగరాజు ను పరామర్శించారు. అనంతరం తన టీం సభ్యుల ద్వారా పుల్ల నాగరాజు కి తీన్మార్ మల్లన్న 10,000 రూపాయల ఆర్థిక సహాయం ను అందజేశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న టీం సోషల్ మీడియా ఇంచార్జి కొలుగూరి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి తీన్మార్ మల్లన్న ఆపన్న హస్తం అందజేయడం ఎంతో స్ఫూర్తిదాయకం అని అన్నారు. అసలు సిసలైన పేదల పక్షపాతి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అని కొనియా డారు. భాదితుడు పుల్ల నాగరాజు తనకు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు పాల్గొన్నారు.

### రాణా ప్రతాప్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్



నర్సంపేట, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేటకు చెందిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ రెడ్డి, రాణా ప్రతాప్ రెడ్డి  తల్లి జయశ్రీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించి నివాళులు అర్పించిన బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి సరోత్తం రెడ్డి ని గెలిపించాలి

### మండల అధ్యక్షుడు రామకృష్ణ

శాయంపేట, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ సూర్య :  వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి బలపరిచిన అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మంగళవారం బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన సరోత్తం రెడ్డి కి ఉపాధ్యాయ వృత్తిలో 36 సంవత్సరాల అనుభవం ఉందని, ఎస్జిటి, ఎస్ ఏ, పీజీహెచ్ఎం గా పనిచేసి అందరి ఆధారాభిమానాలను పెంచుకున్నారని అన్నారు. 20 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ సంఘాల్లో రాష్ట్ర, జిల్లాస్థాయిలో సేవలందించారని, తెలంగాణ ఉద్యమంలో టిటి జాక్ బాధ్యతలు చేపట్టి సకల జనుల సమ్మెలో వేలాది ఉపాధ్యాయులతో 32 రోజులపాటు ఉద్యమ కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కోర్టు కేసులను కూడా ఎదుర్కొన్నారని, సిపిఎస్ రద్దు జీవో 317, పిఆర్సి సహా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారం కోసం ముందుండి పోరాడారని అన్నారు. రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సరోత్తం రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.



### బిఆర్ఎస్ బాటలోనే రేవంత్ సర్కార్

### యువ మోర్చా అధ్యక్షుడు తాటికొండ రవికిరణ్

100 రోజుల్లో 6 గ్యారెంటీలను  అమలు చేస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 14 నెలలు కావస్తున్న ఇచ్చిన హామీలను అమలు చేయక ప్రజలను మోసం చేస్తుందని, ప్రభుత్వ ఉద్యోగాలలో నియమా కలుచే పట్టకుండా నిరుద్యోగులను వంచనకు గురి చేస్తుందని అన్నారు. గత బిఆర్ఎస్ పాలన బాటలోనే ముఖ్యమంత్రి రేవంత్ సర్కార్ నడుస్తుందని, ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీలు నీటి మూటలుగానే నిలిచాయని ఏద్దేవా చేశారు. యువతకు నిరుద్యోగ భృతిక్రింద నెలకు 4000 రూపాయలు ఇస్తామన్న హామీ నిలబెట్టుకోలేదని, మహిళలకు 25 వందల రూపాయల ఆర్థిక సహాయం పత్తా లేకుండా పోయిందని, కాలేజీలకు వెళ్లే అమ్మాయిలకు స్కూటీ అందిస్తాం అన్న హామీలన్నీ గాలిలో కలిసిపోయాయని విమర్శించారు. గత ప్రభుత్వ కాలంలో నియామక ప్రక్రియకు సంబంధించిన పోస్టులను భర్తీ చేసి అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయడానికి పబ్లిసిటీ స్టంట్ గా మార్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం చేయని పనులను చేసినట్టుగా ప్రజల సొమ్ముతో ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. నిర్ణీత గడువులోగా ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను చెల్లిస్తామని ఇచ్చిన హామీని మర్చిపోయారని 7500 కోట్ల ఫీజులు, సిమెంట్ బకాయిలను ప్రభుత్వం చెల్లించడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, ఉపాధ్యాయ సీనియర్ నాయకులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, బాసని విద్యాసాగర్, ఉప్పు రాజు, ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట వ్యతిరేకం




### భ్రూణ హత్యలకు పాల్పడితే కఠిన చర్యలు
### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, ఫిబ్రవరి 18 ,మేజర్ న్యూస్ సూర్య: లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట వ్యతిరేకమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో మహిళా, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల శాఖ , వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో, బేటీ పడావో పదేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్ – 1994పై ఐసీడీఎస్ సూపర్వైజర్ లు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశాలకు ఓరియెంటేషన్ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్ – 1994ను సరిగ్గా అమలు చేయాలన్నారు. పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్ ప్రకారం భ్రూణ హత్యలు చట్టరీత్యా నేరమని అన్నారు. ఈ చట్ట ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి 3 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 10,000 జరిమాన విధించడం జరుగుతుందన్నారు. అలాగే ఈ చర్యల పట్ల ప్రోత్సహించిన వారికి, సహకరించిన వారికి 5ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ. 50,000 జరిమాన విధించడం జరుగుతుందని వివరించారు. గ్రామ, మండల స్థాయిలో ప్రజలకు లింగ నిష్పత్తిపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో ఎక్కడా కూడా లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఆసుపత్రిలో, స్కానింగ్ సెంటర్లలో ఫ్లెక్సీలు, బోర్డులు ఏర్పాటు చేసి చట్టంపై ప్రజలకు స్పష్టంగా తెలియజేస్తూ అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా పీవోలు, డిప్యూటీ డీఎంహెచ్ఓలు ప్రతి ఆసుపత్రిని, జిల్లాలో గల మొత్తం 21 స్కానింగ్ సెంటర్లను సందర్శించి, పరిశీలించాలని ఆదేశించారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు



తీసుకుంటామని హెచ్చరించారు. అంతకుముందు పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్ – 1994పై అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, తదితరులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. జిల్లాలో ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారు, భ్రూణ హత్యలు చేసే వారి గురించి ఫిర్యాదు చేయడానికి మహిళా హెల్ప్ లైన్ నంబర్ 181, అలాగే చైల్ హెల్ప్ లైన్ 1098 నంబరులో సంప్రదించాలని కలెక్టర్ కోరారు. సమాచారాన్ని సీల్ కవర్ ద్వారా పోలీసు అధికారులకు, తమకు ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుడి పేరును బయటకు రానివ్వమని, ఎలాంటి భయాలకు గురికావొద్దని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారికి రూ. 10 వేల నజరానా ఇస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీఎంహెచ్ఓ మల్లికార్జున్ రావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీదేవి, మహిళా సాధికారత కేంద్రం జిల్లా కో–ఆర్డినేటర్ హెచ్. శారద, ప్రోగ్రామింగ్ అధికారి రవీందర్ గౌడ్, సీడీపీఓలు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని కలిసిన టీజీ క్యాబ్ చైర్మన్ రవీందర్ రావు

వర్దన్నపేట.ఫిబ్రవరి18(మేజర్ న్యూస్ సూర్య); డీసీసీబీ మరియు సహకార సంఘాల పదవి కాలం 6 నెలలు పొడిగించిన సందర్భంగా హైదరాబాద్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డిని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావును కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రివర్యులు జానారెడ్డిని డిసిసిబి చైర్మన్లతో కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్లు సత్తయ్య,రమేష్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,బోజా రెడ్డి,వేంకటేశ్వర రావు పాల్గొన్నారు.



# భద్రకాళి చెరువు పూడికతీత పనులను వేగవంతం చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ సూర్య: భద్రకాళి చెరువు పూడికతీత పనులను వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆదేశించారు. మంగళవారం భద్రకాళి చెరువు పూడికతీత పనులను సంబంధిత శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. భద్రకాళి చెరువు పూడికతీత పనులు, మట్టి తరలింపు తదితర విషయాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ చెరువు పూడికతీత పనులలో



భాగంగా తీసిన మట్టిని ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా తరలింపు జరగాలన్నారు. మట్టి తరలింపునకు వాహనాల రాకపోకలకు ఎలాంటి



ఇబ్బందులు కలగకుండా అప్రోచ్ రోడ్డును నిర్మించాలని సూచించారు. మట్టి తరలింపు సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. పనులు జరుగుతున్న చోట్ల రాత్రి వేళలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.మట్టి తరలించే వాహనాల నమోదు కోసం జంక్షన్, చెక్ పోస్ట్ ను ఏర్పాటుచేసి రెవెన్యూ, పోలీస్, సాగునీటి పారుదల, మున్సిపల్ శాఖల సిబ్బందితో 24 గంటల పాటు పర్యవేక్షణ, తనిఖీ ఉండేటట్టు



చూసుకోవాల న్నారు. పూడికతీత మట్టి కావాలనుకునేవారు క్యూబిక్ మీటర్ కు రూ. 72 చెల్లించి తీసుకోవచ్చునని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, మున్సిపల్, కుడా, సాగునీటిపారుదల శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం




మథర్స్ ల్యాండ్ స్కూల్లో టీచర్లతో మాట్లాడిన ఈటల రాజేందర్

నర్సంపేట, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ (సూర్య): నల్గొండ- వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా బిజెపి బలపరిచిన అభ్యర్థి శ్రీ పులి సరోత్తం రెడ్డి కి మీ అమూల్యమైన ఓటు మొదటి (1) ప్రాధాన్యత కి వేసి గెలిపించగలరని ఎన్నికల ప్రచారంలో భాగంగా నర్సంపేట పట్టణం లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ఉపాధ్యాయ ఓటర్లను కలిసి ఓటుని అభ్యర్థించారు.అనంతరం వారు మాట్లాడుతూ పులి సరోత్తం రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా మూడున్నర దశాబ్దాలకు పైగా అనుభవమున్న వారని, ఆది నుండి ఉపాధ్యాయుల సమస్యల గురించి గళం ఎత్తుతూనే ఉన్నారని, జీవో 317 వలన ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పోరాడారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉండి, ఉపాధ్యాయుల సమస్యలను అర్థం చేసుకొని, సమస్యల పరిష్కారానికై పోరాడిన వారిలో సరోత్తం రెడ్డి గారు ముఖ్యులని అన్నారు.ఓటర్ల వారి అభిప్రాయ సలహాలు తీసుకొని మొదటి ఓటు బిజెపికి వేయాలని ప్రతి ఒక్క ఓటర్లను అభ్యర్థించారు. అంతే కాకుండా కంపెనీలలో ఉద్యోగాలు మన వాళ్లకి రావడం లేదు. లిఫ్ట్ బాయ్స్, అటెండర్ వరకే పరిమితం అవుతున్నారు.ఇప్పటికే చాలా వేచిచూసాం ఇక ప్రభుత్వం ఇచ్చిన హామీలపై మరింత గట్టిగా కొట్లాడుతాం అని అన్నారు. రాష్ట్ర బడ్జెట్ జిల్లాల వారీగా ఎలా ఉండదో దేశ బడ్జెట్ కూడా రాష్ట్రాల వారీగా ఉండదు.కొత్త పార్టీ మాట్లాడితే అర్థం ఉంటుంది, కానీ కాంగ్రెస్ పార్టీకి ఆ అవగాహన కూడా మాట్లాడుతుంది. గ్రామ సచివాలయం, అంగన్వాడీ కేంద్రం, స్మశాన వాటిక., పారుతున్న మురుగు కాలువలు, పెరుగుతున్న చెట్లు, వెలుగుతున్న లైట్లు, తడి చెత్త పొడి చెత్త షెడ్లకు 15వ ఫైనాన్స్ కమీషన్ నిధులే అని తెలియదా? రైల్వే స్టేషన్ ఆధునీకరణకు నిధులు ఇచ్చింది కేంద్రం. రామగుండం ఎరువుల కర్మాగారం,కాచిగూడ కోచ్ వ్యాగన్ ఫ్యాక్టరీ ఇచ్చింది కేంద్రం. వివక్ష అని మాట్లాడడానికి అర్థం ఉండాలి కాంగ్రెస్ పార్టీ వాళ్లకు.కేంద్రం ఇస్తున్న సంక్షేమ పథకాలకు రాష్ట్రం వాటా ఇవ్వడం లేదు. అది వివక్ష అంటే. ముందు కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. భారత బడ్జెట్ లో లక్షా యాభై వేల కోట్లు పరిశ్రమల కోసం రాష్ట్రాలకు ఇవ్వడానికి మొదటి సారి పెట్టారు. బయ్యారం స్టీల్ ప్లాంట్ కోసం



ప్రాజెక్ట్ రిపోర్ట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. గ్రీన్ ఫీల్ హైవేల కోసం నష్టపరిహారం పెంచాలని పార్లమెంట్ లో మాట్లాడిన వాన్ని నేను. రేటు నిర్ణయించేది రాష్ట్ర ప్రభుత్వం. ఎక్కువ రేటు నిర్ణయించి రిపోర్ట్ పంపండి. అధికారంలో ఉన్న నేను అడుగుతున్న మీకు అడగడానికి ఏంటి అని ప్రశ్నించారు. అసలు ఈ రాష్ట్రంలో పరిపాలన ఉందా ? లేదా ? రేవంత్ ఆయన బృందం పని చేస్తే అభివృద్ధి జరుగుతుందా మంత్రులందరూ ఐక్యంగా పని చేస్తేనే అభివృద్ధి జరుగుతుంది.సందర్భం వచ్చినప్పుడు అన్నీ విషయాలు మాట్లాడతాము. పనిచేస్తున్న మమ్ముల్ని పట్టుకొని దద్దమ్మలు అంటున్నారు. ఎవరు దద్దమ్మలో త్వరలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో అభ్యర్థి సర్వోత్తమ రెడ్డి గెలుపుతో తెలుస్తుంది అని అన్నారు.ఈ యొక్క కార్యక్రమానికి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్, ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, పరకాల కాంటెస్ట్ అభ్యర్థి కాళీ ప్రసాద్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు,గుగులోత్ స్వరూప, బైరి మురళీకృష్ణ మల్లాడి తిరుపతిరెడ్డి, రాంబాబు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ మరియు మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అల్పాహారం, భోజన సౌకర్యాలు అమలు పకడ్బందీగా నిర్వహించాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహ సంక్షేమ గృహాలు, అంగన్ వాడి కేంద్రాలలో అల్పాహారం, భోజన సౌకర్యాలు అమలును పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని మండల ప్రత్యేక అధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. మంగళ వారం మండల ప్రత్యేక అధికారులతో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, అంగన్ వాడి కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, సంక్షేమ వసతి గృహాల్లో అల్పాహారం,భోజన సౌకర్యాలు, విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు అంశాలపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం నుండి అన్ని మండలాల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాల్లో భోజన నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆదేశించారు. ఇదొక నిరంతర ప్రక్రియగా జరగాలని సూచించారు.ఆహార పదార్థాల శుభ్రత, పోషక విలువలు, వంటగదుల నిర్వహణ, భోజన పరిమాణం, మెనూ అమలు తదితర అంశాలను గమనించి చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ చర్యల ద్వారా విద్యార్థులకు అధిక పోషక విలువలున్న ఉత్తమమైన భోజనం అందించాలనే ఉద్దేశ్యమని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులను పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలను సందర్శించి, అందుతున్న సౌకర్యాలను సమీక్షించాలని ఆదేశించారు. విద్యార్థులకు అందుతున్న మెను, సౌకర్యాల తనిఖీ చేయాలని, తగినన్ని వసతులు కల్పించబడుతున్నాయా అనే విషయాన్ని పరిశీలించాలని సూచించారు. అలాగే టీచింగ్ సిబ్బంది సమయ పాలనను క్షుణ్ణంగా పరిశీలించి, పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తోటి పి.వి. టి.జీ లకు ఆహారభద్రత అంత్యోదయ కార్డులు ఇవ్వాలి

### వరంగల్ జిల్లా తోటి సేవా సంఘం అధ్యక్షులు: గుర్రం రఘు

గీసుగొండ ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ (సూర్య): మైదానం ప్రాంతాల్లో నివసిస్తున్న పి.వి.టి.జీ తోటి తెగ కుటుంబాలకు ఆహార భద్రత,అంత్యోదయ కార్డులు ఇవ్వాలని ఉమ్మడి వరంగల్ జిల్లా తోటి సేవా సంఘం అధ్యక్షులు గుర్రం రఘు కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీ పి.వి. టి.జీ లైన తోటి,కొలామ్స్ కు ఆహారభద్రత ,అంత్యోదయ కార్డులు ఇచ్చి పి.వి. టి.జీ లను ఆదు కుందని,అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొన్ని వందల సంవత్సరాలుగా ఇప్పటి వరకు కడుపేదరికంతో దుర్భరమైన జీవితంతో మైదానం ప్రాంతాల్లో నివసిస్తున్న పి.వి.టి.జీ తోటి తెగ కుటుంబాలకు ఈ పథకం అమలు చేయాలని తోటి పి.వి.టి.జీ లకు ఆహారభద్రత అంత్యోదయ కార్డులు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా వరంగల్ ఆర్.డి.ఓ పరిధిలోని మండలాలైన వరంగల్ మండలంలోని లేబర్ కాలని, ఖిలా వరంగల్ లోని చింతల్,గీసుకొండ మండలంలోని బొడ్డు చింతలపల్లి,గరీబ్ నగర్,అనంతారం, జాన్ పాక గ్రామాల తోటి పి.వి. టి.జీ లకు ఆహారభద్రత అంత్యోదయ కార్డులు అందించాలని ఆర్.డి.ఓని కలసి వినతిపత్రం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా తోటి సేవా



సంఘం అధ్యక్షులు గుర్రం రఘు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యులైన గౌరవ సలహాదారులు సోమ.సాంబయ్య ఉపాధ్యక్షులు గుర్రం.హరీష్,పరపతి సంఘౌ కోశాధికారి సోమ.నాగరాజు , జిల్లా ప్రచార కార్యదర్శులు సాయం. శరత్ బాబు,గుర్రం.రాజశేఖర్, కమిటి సభ్యుడు కుమ్రౌ.శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.



## ములుకనూరు గ్రామీణ పరపతి సంఘాన్ని సందర్శించిన శ్రీలంక అధికారులు

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 18(మేజర్ న్యూస్ సూర్య): ఆర్థిక అభివృద్ధి సాధించడంలో సహకార సంస్థల పాత్ర పై అంతర్జాతీయ కార్యక్రమంలో భాగంగా శ్రీలంక అధికారులు భీమదేవరపల్లి మండలంలో మంగళవారం పర్యటించారు. శ్రీలంక కన్స్యూమర్ కోఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్, 22 సహకార సంఘాల అధికారుల బృందం ముల్కనూర్ మహిళా డెయిరీ, ముల్కనూర్ కో ఆపరేటివ్ రూరల్ బ్యాంక్ అండ్ మార్కెటింగ్ సొసైటీని సందర్శించి, అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి రైతులకు అందిస్తున్న సేవలను, సంఘ కార్యకలాపాలను, లావాదేవీలను వారికి వివరించారు. ముల్కనూర్ మహిళా డెయిరీ విధివిధానాలు, డెయిరీ పనితీరును, పాడి రైతులకు అందిస్తున్న ప్రోత్సాహకాలను జిఎం భాస్కర్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాల ఉత్పత్తుల తయారీ విధానాన్ని పరిశీలించారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### జనగామ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ఠాగూర్



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి18,మేజర్ న్యూస్(సూర్య):విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యతప్రమాణాలు పాటించాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ఠాగూర్ అన్నారు.మంగళవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని పల్లగుట్ట క్రాస్ వద్ద గల సాంఘీక సంక్షేమ పాఠశాల /కళాశాలను అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కామన్ మెనూ పాటించి విద్యార్థులకు ఆరోగ్య కరమైన ఆహారం అందించాలని ప్రిన్సిపాల్, భోజన ఇంచార్జి అలాగే వంటనిర్వహణ కార్మికులకు తగు సూచనలు చేశారు.నాణ్యత ప్రమాణాలు పాటించక పోతే చర్యలుంటాయని హెచ్చరించారు.విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని భోధన సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ కే. కృతమూర్తి,జూనియర్ వీపీ జయందర్,కేర్ టేకేర్ అరుణ,సూపరిండెంట్ శంకరమ్మ, హెల్త్ సూపెర్వైజర్ పవన్ కుమార్, పిఈటీ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### జయంతి ఉత్సవాలు నిర్వహించే స్థలాన్ని పరిశీలించిన అధికారులు



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 18,మేజర్ న్యూస్(సూర్య):సద్గురు శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల సందర్భంగా నేడు స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని పద్మావతి ఫంక్షన్ హాలు ఆవరణలో ఉత్సవాలు నిర్వహించే స్థలాన్ని సంత్ సేవాలాల్ మహారా జ్ ఉత్సవ కన్వీనర్ డిఆర్డిఓ వసంత అలాగే స్టేషన్ ఘనపూర్ ఆర్డీవో డి ఎస్ వెంకన్న మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసి ల్దార్ వెంకటేశ్వర్లు,ఎంపీడీఓ విజయశ్రీ, ఆర్ ఐ లు శ్రీకాంత్ ,సతీష్ లం బాడ నియోజకవర్గ నాయకులు రాజేష్ నాయక్ ,కొర్ర వెంకటేష్ నాయక్ , స్వామి నాయక్, రమేష్ నాయక్, శ్రీను నాయక్, చిరంజీవి నాయక్ ,హుస్సేన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైన్ నిర్మాణానికి సహకరించండి



### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

### తెలంగాణ కాలనీ లో క్షేత్ర స్థాయి లో పరిశీలన

వరంగల్ టౌన్ ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ సూర్య: స్థానిక కాలనీవాసులు డ్రైన్ నిర్మాణానికి సహకరించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు.నగర పరిధిలోని 42 వ డివిజన్ తెలంగాణ కాలనీలో డ్రైన్ ఏర్పాటుకు టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు నిర్వహించిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్థానిక ప్రజల యొక్క సౌకర్యార్థం డ్రైన్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందుకోసం స్థానికుల తో పాటు సదరు యాజమాన్యం సహకరించాలని వారికి న్యాయం చేస్తామని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఇన్చార్జి సిపి రవీంద్ర రాడే కర్, ఈ ఈ శ్రీనివాస్, టి పి ఎస్ అనిల్ ,ఏ ఈ మోజామిల్ తదితరులు పాల్గొన్నారు.





## బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందజేత

రాయపర్తి, ఫిబ్రవరి 18 (మేజర్ న్యూస్ సూర్య): మండలం లోని కొలను పల్లి గ్రామానికి చెందిన వంగాల యాకాంత, కొత్తూరు గ్రామానికి చెందిన ఆకారపు సోమక్క, వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన మంద పద్మ బిఆర్ఎస్ పార్టీ కార్య కర్తలు ఇటీవల అనారోగ్యాలతో మరణించగా మంగళవారం బాధిత కుటుంబాలను శ్రీ రాజరాజేశ్వరి ఫార్చ్యూన్ ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి నిత్యవసర వస్తువులు అంద జేశారు. అనంతరం మైలారం గ్రామానికి చెందిన గబ్బెట అనిల్ అనారోగ్యంతో తొర్రూరు పట్టణంలోని మెడికేర్ హాస్పటల్లో చికిత్స పొందుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబానికి 10,000 రూపాయలను అందజేశారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని అన్నారు తాను సంపాదించిన దానితో పేదలకు సేవ చేయడం సంతృప్తినిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఫౌండేషన్ ప్రతినిధులు ₹లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్, ఎల్లస్వామి, కర్ర రవీందర్ రెడ్డి,కందికట్ల స్వామి, గూబ యాకయ్య, చిట్యాల వెంకన్న, తోట నర్సింగొా,పాలేపు శ్రీనివాస్, తాటికాయల భాస్కర్, చిప్ప శ్రీను, కందికట్ల శ్రీనివాస్, బీమని యాదగిరి, శ్రీనివాస్, కొండా భాస్కర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు

## సాంకేతిక విజ్ఞానం పై విద్యార్థులకు అవగాహన




ఏటూరునాగారం. ఫిబ్రవరి 17.మేజర్ న్యూస్ సూర్య: సాంకేతిక విజ్ఞానాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాలని పీఎం ఎస్ఆర్ఐ జెడ్పీహెచ్ఎస్ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ లక్ష్మణ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు 130 మంది కలిసి హనుమకొండలోని ఎన్ఐటీ యూనివర్సిటీని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాంకేతిక విద్య, శాస్త్రీయ విద్య పెంపొందించేందుకు స్టెమ్ సంస్థ ద్వారా స్టడీ టూర్ ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. 'ఇంగ్లీష్, మ్యాథ్స్, ఫిజికల్స్ సైన్స్పై విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. భవిష్యత్లో క్రమశిక్షణతో కూడిన విద్యతో ఉన్నత స్థాయికి చేరేందుకు ఈ టూర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లయ్య, రాజు, రజిని, రజిత పాల్గొన్నారు.



# కష్టపడ్డ ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటా



### అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గడపగడపకు తీసుకెళ్లే బాధ్యత గ్రామ నాయకులదే

### రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కొరకు కలిసికట్టుగా పని చేయాలి

### రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లో జరిగిన కాంగ్రెస్

### ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే జీఎస్సార్

రేగొండ/కొత్తపల్లిగోరి, ఫిబ్రవరి 18,మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి, నా గెలుపు కొరకు కష్టపడ్డ ప్రతీ ఒక్క కార్యకర్తకు అండగా ఉంటానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం రేగొండ, కొత్తపల్లిగోరి మండల కేంద్రాలల్లో వేరువేరుగా ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సయ్య అధ్యక్షతన నిర్వహించిన అన్ని గ్రామాల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో దాదాపు అన్ని గ్రామాలలో పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించాలని, అందుకొరకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కష్టపడే ప్రతి ఒక్కరికి అవకాశాలు వస్తాయని, పదవులు కోరుకుంటే రావని, ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లే బాధ్యత గ్రామ నాయకులదేనన్నారు. వీలైనన్ని ఎక్కువ గ్రామాలు ఏకగ్రీవం అయ్యేలా చూడాలని పిలుపునిచ్చారు. పాత, కొత్త నాయకత్వం అని తేడా లేకుండా పనిచేయాలన్నారు. గ్రామాలలో వర్గాలుగా విడిపోయి పార్టీకి నష్టం చేసేలా చూస్తే ఊరుకునేది లేదనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఏసిఎస్ చైర్మన్ విజ్జన్ రావు,ఎస్ఎస్ఆర్ అధినేత సంపత్ రావు,జిల్లా నాయకులు పున్నం రవి,భలేరావు మనోహర్ రావు,కోటంచ ఆలయ కమిటీ చైర్మన్ ముల్కనూరి భిక్షపతి,జిల్లా నాయకులు,మండల నాయకులు,యువజన నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



### కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే...

రెండు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశాల కంటే ముందు ఎమ్మెల్యే రేగొండ మండలం కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం దేవాలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి పరిశీలించారు. పనులను త్వరితగతిన నాణ్యతతో చేపట్టాలని సూచించారు.







## నిషేధిత గుట్కా ప్యాకెట్లు పట్టివేత

గీసుగొండ ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని ధర్మారం వద్ద గీసుగొండ పోలీసులు నిషేధిత గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.సీఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం ధర్మారంలోని హోల్సేల్ కాంప్లెక్స్ వద్ద ఎస్.ఐ ప్రశాంత్ బాబు ఆద్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా అక్రమంగా గుట్కా విక్రయాలు జరుపుతున్న అవర్ల శ్యామ్ అనే వ్యక్తి వద్ద రూ.84 వేల విలువైన గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నరని అన్నారు. నిందితుడుని అదపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. నిందితుడుకి రాజ్ పురోహిత్ అనే వ్యక్తి గుట్కా పాకెట్స్ సరఫరా చేసినట్లు తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీరాజేందర్ రెడ్డి

రాయపర్తి, ఫిబ్రవరి 18 (మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రంలోని గుబ్బడి తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయ కులు గుగులోత్ మోహన్-వినోదా దంపతుల కుమారుడు గుగులోత్ సంతోష్-అనూష ల వివాహ మహోత్సవంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి బహుమతులను అందించి వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణా రెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, పెండ్లి మహేందర్ రెడ్డి,యూత్ అధ్యక్షుడు కళ్యాణ్,ఆకుల సురేందర్ రావు, రెం టాల గోవర్ధన్ రెడ్డి,ఈరెడ్డి నర్సింహా రెడ్డి, చిర్ర మల్లయ్య, ఉల్లెంగుల నర్సయ్య,ఎండి అఫ్రోజ్, ఎండి నయీమ్, ఎండి మహిముద్,గుగులోత్ యాకూబ్, గారె బిక్షపతి, చెవ్వ కాశీనాథం,గుగులోత్ విజయ్, తదితరులు పాల్గొన్నారు.



# చిన్నపిల్లను బడికి పంపుతరా..?



- చిన్నారి తల్లితో అంగన్‌వాడీ టీచర్ దురుసు ప్రవర్తన
- ములుగులోని సుభాష్ కాలనీ సెంటర్ లో ఘటన
- విచారణ చేపట్టిన సీడీపీవో

ములుగు రూరల్ ఫిబ్రవరి 18 ( మేజర్ న్యూస్ సూర్య) : బాలింతలు, గర్భిణీలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాల్సిన అంగన్‌వాడీ టీచర్లు కేంద్రానికి వచ్చే వారితో దురుసుగా ప్రవర్తిస్తున్నారు. చిన్నారిని అంగన్‌వాడీ కేంద్రానికి పంపిన తల్లి మధ్యాహ్నం క్షేమసమాచారాలు అడిగేందుకు ఫోన్ చేస్తే ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని ఆరోపించారు. ఈ విషయంపై సీడీపీవో, డీడబ్ల్యూవోలకు తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. ములుగులోని గడిగడ్డ అంగన్‌వాడీ కేంద్రాన్ని సుభాష్ నగర్ లో నిర్వహిస్తున్నారు. అయితే అదే ప్రాంతంలో నివాసముంటున్న కె.కావ్య తన మూడేళ్ల చిన్నారిని సోమవారం అంగన్‌వాడీ కేంద్రానికి తీసుకెళ్లారు. మధ్యాహ్నం సమయంలో తన కూతురి క్షేమసమాచారం తెలుసుకునేందుకు అంగన్‌వాడీ టీచర్ కు ఫోన్ చేశారు. అయితే ఇంత చిన్న అమ్మాయిని పంపిస్తారా..? ఈ అమ్మాయి స్కూల్ లో ఉంటదా..? అంటూ దురుసుగా మాట్లాడింది. ఈ విషయాన్ని చిన్నారి తల్లి తన అత్తమ్మకు తెలిపి ఇరువురు కలిసి మంగళవారం ఉదయం అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లారు. సెంటర్ కు తమ బిడ్డను పంపాలా వద్దా అని అడగగా మళ్లీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్నితన భర్త అరవింద్ కు తెలియజేయడంతో వెంటనే సీడీపీవోతోపాటు జిల్లా సంక్షేమ అధికారిణికి ఫిర్యాదు చేశారు. సీడీపీవో శిరీష స్పందించి సూపర్ వైజర్ కావ్యను సుభాష్ నగర్ లోని అంగన్‌వాడీ కేంద్రానికి పంపించి విచారణ జరిపించారు.

తప్పు ఒప్పుకున్న టీచర్ చిన్నారి తల్లికి క్షమాపణ చెప్పారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కావొద్దని సూపర్ వైజర్ టీచర్ ను హెచ్చరించారు. కాగా, తన మూడేళ్ల బిడ్డను అంగన్ వాడీ కేంద్రానికి పంపితే సక్రమంగా చూసుకోలేదని, తమపై దురసుగా ప్రవర్తించిందని, సదరు టీచర్ పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.



## సేవాలాల్ సేవలు చిరస్మరణీయం

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్
- ములుగు మండలం పత్తిపల్లిలో భోగ్ భండారో నిర్వహణ



ములుగు రూరల్, ఫిబ్రవరి18 ( మేజర్ న్యూస్ సూర్య) : సంత్ సేవాలాల్ మహరాజ్ సేవలు చిరస్మరణీయమని, బంజారాల ఆరాధ్యదైవాన్ని నిత్యం కొలుచుకోవడంతో లోకకళ్యాణానికి నిదర్శనమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ అన్నారు. సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా కిషన్ మహరాజ్ మహా భోగ్ బండారో కార్యక్రమంలో రవిచందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంత్ సేవాలాల్ బంజారాల ఆరాధ్య దైవమని, పత్తిపల్లిలో ప్రత్యేక గుడి నిర్మించి కొలుచుకోవడం సంతోషకంగా ఉందన్నారు. గుడి విస్తరణ కోసం మంత్రి సీతక్కతో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ.చాంద్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ చిక్కుల రాములు, నాయకులు మట్టెవాడ తిరుపతి, అభినయ్, లక్కీ, ధారవత్ సారయ్య, గోర్ సిక్వాడి సేనలు పోరిక రాజ్ కుమార్, రాహుల్, హరిలాల్, బాబు రవివర్మ, పోరిక నందా నాయక్, భీమ నాయక్, హట్కర్ హేమ్లాల్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవతల ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలి

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**



గణపురం రూరల్ ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య: గ్రామదేవతల ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మాధవరావుపల్లి కాలనీలో ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న గ్రామదేవతల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులకు శుభాకాంక్షలు తెలిపి, గ్రామ దేవతల ఆశీర్వాదంతో ఈ ప్రాంతం దినదినాభివృద్ధి చెందాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో జీవించాలని గ్రామ దేవతలను వేడుకున్నారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ నాయకులు గ్రామస్థులు ఉన్నారు.



## ఆర్టీఐ ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుమన్ గౌడ్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్: సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా జిల్లా కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గా భూపాలపల్లి మండలం, గొర్లవేడు గ్రామానికి చెందిన మూల సుమన్ గౌడ్ నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన సుమన్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతామని, సొసైటీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. సహ చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పై నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు, కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## మృతిచెందిన స్నేహితుడి కుటుంబానికి అండ



గీసుగొండ ఫిబ్రవరి18 (సూర్య) మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన బిల్లా శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు.ఈ విషయం తెలుసుకున్న పదవ తరగతి బ్యాచ్ కు చెందిన చిన్ననాటి మిత్రులు వారి కుటుంబానికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో కేత్తే వీరేందర్,తూముగంటి శ్రీకాంత్,రాయపురి రాజేష్, చిగురు సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలి



గణపురం రూరల్ ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య: 27న జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్ - నల్గొండ - ఖమ్మం నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సరోత్తం రెడ్డి ని గెలిపించాలని మంగళవారం గణపురం మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ స్కూల్ పాఠశాలలోని ఉపాధ్యాయులను కలిసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. 9240015247 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం కలాశాలాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్, బిజెపి మండల సీనియర్ నాయకులు మాదాసు, మొగిలి గౌడ్ ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ వడ్డే రాజశేఖర్, బీజేవైఎం నాయకులు డాకూరి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశరాజుపల్లి గ్రామంలో పర్యటించిన ఎంపీడీవో

- ఉపాధి హామీ పథకంలో నిర్మించిన పశువుల పాక పరిశీలన
- అంగన్వాడి సెంటర్, ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణపై ఆరా
- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎంపీడీవో గుండె బాబు





కమలాపూర్ ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య :కమలాపూర్ మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలో మండల అభివృద్ధి అధికారి గుండె బాబు మంగళవారం పర్యటించారు. గ్రామంలోని ఎండి యూసఫ్ అనే రైతు ఉపాధి హామీ పథకంలో లక్ష రూపాయలతో నిర్మించినటువంటి పశువుల పాక ను పరిశీలించారు. పశువుల పాక ఉపయోగం పై రైతును వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలోని పిల్లల సంఖ్య వారి మెను వివరాలు అంగన్వాడి టీచర్ శోభ ని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. వంటలు రుచికరంగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో ఎక్కడ నిర్లక్ష్యం వహించరాదని పాఠశాల హెచ్ఎం స్వర్ణ ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రమేష్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి



పరకాల రూరల్ ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామ వాస్తవ్యులు బిజెపి సీనియర్ నాయకులు కొమ్మిడి మహేందర్ రెడ్డి తల్లి కొమ్మిడి శాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మంగళవారం బాధిత కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో పరకాల మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్, బీజేపీ నాయకులు తండ కుమారస్వామి, ఎదునూరి లింగయ్య, చిర్ర చక్రపాణి,మల్లారెడ్డి, జన్ను లింగయ్య, ప్రమోద్ కుమార్, కొమురయ్య,తడుక సురేష్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆస్పత్రులలల్లో విధిగా దరల పట్టికను ప్రదర్శించాలి

## -జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళిధర్







-జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళిధర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి,మేజర్ న్యూస్ (సూర్య ):ఆస్పత్రులల్లో విధిగా దరల పట్టికను ప్రదర్శించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళిధర్ అన్నారు.మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళిధర్ మరియు ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని లక్ష్మీ నర్సింగ్ హొామ్ ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా లక్ష్మీ నర్సింగ్ హొామ్ లో వైద్యుడు డాక్టర్ ఇంద్రసేనారెడ్డి,వారు అంధించే సేవలకు సంబంధించి తీసుకునే రుసుముల పట్టికను అందరికీ తెలిసే విదముగా తెలుగులో రుసుముల వివరాలు తెలియపరచాలని జిల్లా వైద్యాధికారి అన్నారు. అదేవిధంగా ప్రతి ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లు, యాజమాన్యాలు విధిగా దరల పట్టికను ప్రదర్శించాలని, సిబ్బంది కి సంభందిచిన ధ్రువీకరణ పత్రాలను విధిగా తనిఖీ అధికారులకు చూపించాలని, నర్సింగ్ హొామ్ లో పనిచేసే సిబ్బంది హాజరు పట్టికలో హొదాను రాయాలని మరియు వారి యొక్క క్వాలిఫైడ్ సర్టిఫికెట్స్ ను ఆసుపత్రి సిబ్బంది వివరాలను మారినట్లయితే, జిల్లా కార్యాలయానికి క్వాలిఫైడ్ జిరాక్స్ కాపీలను పంపించాలని, ఆసుపత్రి రికార్డుల నిర్వహణ తనిఖీ చేయడం జరిగింది. జనన ధ్రువీకరణ పత్రాలు పుట్టిన వెంటనే ఇవ్వాలని, హాస్పిటలకు వచ్చే రోగులకు మర్యాదగా మాట్లాడాలని,స్కానింగ్ సెంటర్లలలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా గైనకాలజిస్టు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత ఆడ మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని పేర్కొంటూ అన్ని స్కానింగ్ సెంటర్లలో ,స్కానింగ్ చేసే గదిలో మరియు ఫామ్ -%ఖీ% ఏ రోజువి ఆ రోజే ఆన్లైన్ చేయాలని, ఆన్లైన్ చేసిన అన్ని ఫారం-%ఖీ% లు అన్నీ ప్రతినెల 5వ తారీఖు లోపు జిల్లా వైద్యఆరోగ్య శాఖా కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. ఈ తనిఖీ లో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ విజయ్ కుమార్, ఆరోగ్య విద్యా బోధకులు కె,వి. రాజు సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో బీసీలకు రిజర్వుడుస్థానాలుకేటాయించాలి



- -లక్షకోట్లతో బీసీ బ్యాంకు ఏర్పాటు చెయ్యాలి
- -కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చెయ్యాలి
- -బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కు వినతిపత్రం అందజేత
- -సానుకూలంగా స్పందించిన ఈటెల రాజేందర్
- -ప్రధాని దృష్టికి తీసుకెళ్తానని హామీ
- -జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 17,మేజర్ న్యూస్ (సూర్య ):బీసీలకు చట్టసభల్లో ఎంపీ, ఎమ్మెల్యే రిజర్వుడు స్థానాలు కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మానుకోటను విచ్చేసిన మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఎంపీ సానుకూలంగా స్పందించారు. ఈవిషయంపై ప్రధాని దృష్టికి తీసుకుపోతానని హామీ ఇచ్చారు. అనంతరం శంతన్ రామరాజు మాట్లాడుతూ విద్య, వైద్య, ఉపాధి, రాజకీయ, పదోన్నతుల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని వాపోయారు. జనాభాలో సగానికిపైగా ఉండి ఉత్పత్తిశ్రేణి వర్గాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థిక వెన్నెముకగా బీసీలు ఉన్నారన్నారు. ప్రతియేటా బీసీలకు బడ్జెట్లో నామమాత్రపు నిధులు కేటాయిస్తూ వాటిని పేపర్ల వరకే పరిమితం చేస్తున్నారని విచారం వ్యక్తంచేశారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వుడు స్థానాలతో పాటు లక్షకోట్లతో బీసీ బ్యాంకును ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. వందకోట్లున్న బీసీలకు కేంద్రంలో ఒక మంత్రిత్వశాఖ లేకపోవడం సిగ్గుచేటని తక్షణమే ఆలోటును పూరించాలని సూచించారు. బీసీలను ఓటుబ్యాంకుగా చూస్తే సహించే రోజులు కావన్నారు. బీసీ యువత, మేధావులు చైతన్యవంతులై తమకు జరుగుతున్న అన్యాయాన్ని గొంతెత్తి చాటుతున్నారని హర్షం వ్యక్తంచేశారు. బీసీలంతా కలిసి తమ హక్కుల సాధనలో ముందుండాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో బీసీ నాయకులు కమ్మగాని కృష్ణమూర్తి, కోలా సత్యం, అల్వాల లాలయ్య, వీరమల్ల ప్రేమ్ కుమార్, చుక్కల నరేష్, మల్లం యశ్వంత్, ఎలగలబోయిన శ్రావణ్, తోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా వరంగల్ లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

### బిజెపి అభ్యర్థి ని గెలిపించాలని కోరిన జిల్లా అధ్యక్షుడు

### గంట రవికుమార్



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి18 మేజర్ న్యూస్ (సూర్య)నల్గొండ- వరంగల్- ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి ని గెలిపించగలని శివనగర్ 34వ డివిజన్ లో బిజెపి శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ముఖ్యఅతిథిగా బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొని ఉపాధ్యాయ ఓటర్లను కలిసారు.అనంతరం వారు మాట్లాడుతూ పులి సరోత్తం రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా మూడున్నర దశాబ్దాలకు పైగా అనుభవమున్న వారని,ఆది నుండి ఉపాధ్యాయుల సమస్యల గురించి గళం ఎత్తుతూనే ఉన్నారని అన్నారు.%+ూ% 317 వలన ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పోరాటం చేశారన్నారు.ఉపాధ్యాయ వృత్తిలో ఉండి, ఉపాధ్యాయుల సమస్యలను అర్థం చేసుకొని,సమస్యల పరిష్కారానికై పోరాడిన వారిలో సరోత్తం రెడ్డి ముఖ్యులని అన్నారు.ఓటర్ల వారి అభిప్రాయ సలహాలు తీసుకొని మొదటి ఓటు బిజెపికి వేయాలని ప్రతి ఒక్క ఓటర్లకు విన్నవించుకోవడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,డివిజన్ ఓ.బి.సి అధ్యక్షులు బోడకుంట్ల శివశంకర్, బూత్ అధ్యక్షులు పావుశెట్టి స్వరూప,శ్రీనివాస్,శెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### సైనిక్ స్కూల్లో ఇంటర్మీడియట్ విద్యార్థుల

### మధ్య ఘర్షణ, విద్యార్థి మిస్సింగ్



నర్సంపేట, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ (సూర్య): ఖానాపురం(మం) అశోక్ నగర్ లోని సైనిక్ స్కూల్లో ఇంటర్మీడియట్ విద్యార్థుల మధ్య ఆదివారం రోజున జరిగిన ఘర్షణ విషయం ఆలస్యం గా వెలుగులోకి వచ్చింది.అశోక్ నగర్ గ్రామంలోనీ సైనిక్ స్కూల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న సాయివర్ధన్ వయస్సు 17 అనే విద్యార్థి తేది 16.02.2025 నాడు ఉదయం తోటి విద్యార్థులతో జరిగిన గొడవను మనసులో పెట్టుకొని, 17.02.2025 నాడు ఉదయం 06:00 గంటల కు స్కూల్ నుండి ఎవరికీ చెప్పకుండా వెళ్ళినాడని విద్యార్థి తల్లిదండ్రులు వజ్జ నారాయణ, తండ్రి.వీరయ్య, గ్రామం పడుగోని గూడెం, గుండాల మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారు ఖానాపురం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. పోలీసు వారు మిస్సింగ్ కేసు గా నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాము అని తెలియజేశారు. విద్యార్థి స్కూల్ నుండి వెళ్ళునపుడు వైట్ టీ షర్ట్, లోయర్ ధరించి ఉన్నాడు. ఎవరికైన ఇట్టి వ్యక్తి యొక్క సమాచారం తెలిసినచో ఎస్సై ఖానాపురం. 8712685234,పోలీస్ స్టేషన్ ఖానాపురం - 8712585025 లకు సమాచారం ఇవ్వాలని పోలీస్ శాఖ వారు తెలియజేశారు.

# మన పోలీస్ అంజయ్య సేవలు భేష్



### -జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

### -తెలంగాణ రాష్టానికి వన్నె తెచ్చిన పోలీస్

### -అల్ ఇండియా లో సిల్వర్ మెడల్ పొందిన అంజయ్య

### - అభినందించిన జిల్లా ఎస్పీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18,మేజర్ న్యూస్ (సూర్య ):మహబూబాబాద్ పోలీస్ సేవలు భేష్ అని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అంజయ్య ను అభినందించారు.రెండు నెలల పాటు ఇంటిగ్రేటర్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీలో ఎస్పీ రామకృష్ణ ఇంటలిజెన్స్ సెక్యూటీ వింగ్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ తీసుకోని ఈనెల ఫిబ్రవరి 10నుండి15 తారీఖున రాంచీ లో జరిగిన 68 వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ లో ఆంటీ సబటేజ్ చెక్ రూమ్ సర్చ్ విభాగం వి విఐ పి వి ఐపి నివాసం ఉండే రూంను ఎలాంటి హానికర వస్తువులు లేకుండా చుకునే విధానంలో తెలంగాణా తరుపున పాల్గొన్న అంజయ్యకు సిల్వర్ మెడల్ ఐజి ఎస్.కే సిన్హా చేస్తులమీదుగా అందుకున్నారు. ఇందుకు మహబూబాబాద్ జిల్లా తరుపున జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రాంనాద్ కేకన్ రిజర్వు డీ ఎస్పీ శ్రీనివాస్ మరియు విజయ్ ప్రతాప్, అడ్మిన్ రిజర్వు ఇన్ స్పెక్టర్ అనిల్ కుమార్ బాంబు స్క్వాడ్ సిబ్బంది ఆంజయ్యకు పూల బొకే అందజేసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

# తెలుగు జానపద కళారూపాలలో చిందు భాగోతం ప్రముఖమైనది





### ప్రముఖ చిందు కళాకారులు పద్మశ్రీ గడ్డం సమ్మయ్య

### తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ,

### ఇండస్ బుక్ ట్రస్టు ఆధ్వర్యంలో

### ఘనంగా తెలంగాణ చిందు యక్షగాన నాటకోత్సవాలు

పాలకుర్తి ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ (సూర్య)తెలుగు జానపద కళారూపాలలో చిందు భాగోతం ప్రముఖమైనదని, అనేకమైన అంశాలతో ప్రత్యేకత కల్గిన జానపద నాటకం శతాబ్దాలుగా ప్రజల్లో జీవిస్తున్న భారతం, భాగవతం, రామాయణం పురాణ గాథాలను సామాన్య ప్రజలకు జన రంజకంగా ప్రదర్శనలు చేస్తున్న పురాతన జానపద కళారూపం చిందు యక్షగానం అని, ప్రాచీనమైన చారిత్రక నేపథ్యం కల్గివుందని ప్రముఖ చిందు కళాకారులు పద్మశ్రీ గడ్డం సమ్మయ్య అన్నారు. తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ, ఇండస్ బుక్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ ఆరూరి సుధాకర్ ఆధ్వర్యంలోచిందు యక్షగాన నాటకోత్సవాలు మంగళవారం మండల కేంద్రంలో కన్నుల పండువగా సాగాయి. చిందు యక్షగానంలో పౌరాణిక కథలతో పాటు పలు సామాజిక అంశాలపై ప్రముఖ చిందు కళాకారులు పద్మశ్రీ గడ్డం సమ్మయ్య, గడ్డం శ్రీనివాస్, గడ్డం సంజీవ, గడ్డం రఘుపతి, గడ్డం సోమరాజు బృందాలు ప్రదర్శనలిచ్చారు.పౌరాణిక పాత్రల్లో కళాకారులు ఒదిగిపోయారు.అనంతరం పద్మశ్రీ గడ్డం సమ్మయ్య తో కలిసి డాక్టర్ సుధాకర్ కళాకారులకు సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో నిచ్చెన మెట్ల అసమానతలతో నిర్మాణమైన కుల వ్యవస్థ పైన దిక్కార స్వరం వినిపించిన ఏకైక జానపద కళారూపం చిందు భాగోతమని అన్నారు.ఈ కళారూపం తెలంగాణలో ఎంతో ప్రసిద్ధి పొందిందని, తెలంగాణ ప్రాంతంలోనే కాక మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో కూడా చిందు భాగోతం ప్రదర్శిస్తున్నారని అన్నారు. యక్ష గాన కళారూపాలను ప్రదర్శిస్తూ చిందు కళాకారులు నేటికీ ఈ కళకు జీవం పోస్తున్నారని తెలిపారు. యక్షగాన కళారూపాలు ఎంతోమందికి జీవనోపాధిని అందించడంతోపాటు ప్రజలకు విజ్ఞాన వినోదాలను అందిస్తున్నాయని తెలిపారు.కార్యక్రమాల ప్రారంభానికి ముందు తెలంగాణ తల్లీ, వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.చిందు నాటక ప్రదర్శనాలు, కళాకారులకు సన్మానం చేసి గౌరవించుకున్నారు. వారి కళ విశిష్టత, సంప్రదాయం, సంస్కృతిని కాపాడుకోవాడానికే ప్రముఖ పరిశోధకులతో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించారు. ఆచార్య భట్టు రమేష్, తాడి ప్రకాశ్ రావు, డాక్టర్ గడ్డం వెంకన్న, డాక్టర్ మార్గం లక్ష్మినారాయణ, గుడిపల్లి రవి అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు. ప్రముఖ చిందు కళాకారులు పద్మశ్రీ గడ్డం సమ్మయ్య, గడ్డం శ్రీనివాస్, గడ్డం సంజీవ, గడ్డం రఘుపతి, గడ్డం సోమరాజు బృందాలు పాల్గొన్నారు.

### గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



ఇనుగుర్తి, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని మీట్యా తండాకు చెందిన గూగులోత్ రమేష్ (36) హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు.నెల్లికుదురు ఎస్ఐ రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం మీట్యా తండాకు చెందిన గూగులోత్ రమేష్ ను ఈనెల 10వ తారీఖు రాత్రి అదే తండాకు చెందిన గూగులోత్ శంకర్ ఒంగోలుకు పనికి వెళ్దామని ఇంటి నుండి తీసుకొని వెళ్లగా మరుసటి రోజు ఉదయం తీవ్రమైన గాయాలతో రక్తస్రావం అయ్యి పడి ఉండగా విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స కోసం వరంగల్ గాంధీ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తుండగా ఈనెల 17న రాత్రి 10:30 నిమిషాల సమయంలో మృతి చెందినట్లు తెలిపారు.గూగులోత్ శంకర్ అనే వ్యక్తి గూగులోత్ రమేష్ ను పని కోసం తీసుకువెళ్లాడు కాబట్టి తనే హత్య చేసినట్లు అనుమానం ఉన్నదని తన బావమరిది బానోత్ ప్రవీణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అటెంప్ట్ మర్డర్ క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని అన్నారు.

## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 18(మేజర్ న్యూస్ సూర్య):ప్రతి మహిళ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సఖి లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి సూచించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో మార్గదర్శి మహిళా అభ్యుదయ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం 'సఖి అవగాహన'కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలను వివరించారు. చట్టాలపై అవగాహన కల్పించారు. గృహహింస, లైంగిక దాడి, పని ప్రదేశంలో వేధింపులు, అత్యాచారాల ఘటనల నుంచి రక్షణ కోసం సఖి సెంటర్ పనిచేస్తుందన్నారు. మహిళలకు సమస్యలు ఉంటే ఉమెన్ హెల్ప్ లైన్ 181, చైల్డ్ లైన్ 1098 కు కాల్ చేస్తే తక్షణ సహాయం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కేస్ వర్కింగ్ భారతి, చీఫ్ ఎగ్జిక్యూటివ్ కుమారస్వామి, మార్గదర్శి మేనేజర్ పద్మ, కార్యదర్శి అనూష, డైరెక్టర్ స్వప్న, స్రవంతి, అంజలి పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి





### వైద్యాధికారులు, సూపర్వైజర్ లతో సమీక్ష సమావేశం

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ బి సాంబశివరావు

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి18 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ జిల్లా లోని ప్రభుత్వ ఆరోగ్య శాఖ అధికారులు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ బి సాంబశివరావు అన్నారు.మంగళవారం వరంగల్ జిల్లా మీటింగ్ హాల్ నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గీసుకొండ,రాయపర్తి(డబ్ల్యు) వైద్యాధికారులు సూపర్వైజర్ స్టాఫ్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశం లో వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు పూర్తి చేయాలని సూచించారు. ప్రధానంగా మాతా శిశు సంరక్షణ,వ్యాక్సినేషన్, సాధారణ ప్రసవాలు,టిబి నోటిఫికేషన్,పల్లె దావకానలలో సంక్రమిత అసంక్రమిత వ్యాధుల గురించి అప్డేట్ చేయడంలో కొన్ని ఆరోగ్య ఉప కేంద్రాల సిబ్బంది నిర్లక్ష్యంతో పూర్తి చేయనందుకు చేయనందుకు వారిని ప్రశ్నించి పూర్తి చేయాలని హెచ్చరించారు.ప్రతి ఉద్యోగి తమ ఉద్యోగ ధర్మమును, సమయ పాలనను పాటించాలని అన్నారు. డిప్యూటీ డిఎంహెచ్వో /డి ఐ ఓ డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ వ్యాక్సినేషన్ 100% పూర్తి చేయాలని నిర్దేశించడం జరిగిందని అన్నారు.డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మోహన్ సింగ్ మాట్లాడుతూ టీబీ వ్యాక్సినేషన్,టీ బి నోటిఫికేషన్ పూర్తి చేయాలని కోరారు.ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ 30 సంవత్సరాలు పైబడిన వారందరికి తగిన పరీక్షలు చేసి డాక్టర్ చే వ్యాధి నిర్ధారణ చేసి హైపర్ టెన్షన్, మధుమేహము,క్యాన్సర్ వ్యాధి నిర్ధారణలు చేసి తగిన చికిత్సలు అందించాలని కోరారు.మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారిని డాక్టర్ అర్చన మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీని త్వరగా నమోదు చేస్తూ వారికి టీడీ వ్యాక్సినేషన్,రక్తహీనత లేకుండా ఐఎఫ్ఏ గోళీలు అందించాలని,మూడు చెకప్ లు పూర్తి చేసి డాక్టర్ చే పరీక్షలు చేయించాలని, వారిని సాధారణ ప్రసవాల వైపు మళ్ళించాలని కోరారు.ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ పల్లె దవాఖానలో అందించే అన్ని సేవలను ఆన్లైన్లో ఎంటర్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమములో ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్,డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఇన్చార్జి డిపిహెచ్ఎన్ఓ జ్ఞాన సుందరి ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్వైజర్ల స్టాఫ్ ,డిపిఓ అర్చన ,డిడిఎం నితిన్ రెడ్డి సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## నెమలి అప్పగింత ...కాపాడిన వారిని అభినందించిన అధికారులు





దంతాలపల్లి,ఫిబ్రవరి 18 (సూర్య న్యూస్): అడవి ప్రాంతం నుండి వచ్చిన నెమలి (జాతీయ పక్షి) మండలంలోని బొడ్లాడ గ్రామంలోని శ్మశాన వద్ద కాలు విరిగి అనారోగ్యంతో పడిపోగా, లేవ లేని స్థితిలో ఉన్న నెమలిని గమనించిన గ్రామానికి చెందిన తాటిపల్లి ప్రభాకర్ - అనిత దంపతులు,కాంసాని శ్రీకాంత్ లు నెమలిని చేరదీసి ఇంటికి తీసుకువచ్చి చికిత్స చేయించి,సపర్యలు చేయడంతో విరిగిన కాలు అతుక్కుని ఆరోగ్యవంతంగా కోలుకున్న నెమలిని మంగళవారం దంతాలపల్లి పోలీస్ స్టేషన్ లో స్థానిక ఎస్సై పిల్లల రాజు సమక్షంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సమ్మయ్య కు అప్పగించారు.నెమలిని కాపాడిన యువతనుపోలీసులు,ఫారెస్ట్ అధికారులు శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది స్వామి, గ్రామ నాయకులు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలో పాల్గొనని వారు దరఖాస్తు చేసుకోండి -ఎంపీడీవో వీరేశం

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 18(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల పరిధిలోని ప్రజలు గతంలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వేలో పాల్గొనని కుటుంబాలు స్వచ్ఛందంగా ప్రజా పాలన సేవా కేంద్రంలో ఈనెల 28వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఎంపీడీవో వీరేశం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కుల గణన సర్వేలో పాల్గొనని వారికి ప్రభుత్వం మరొకసారి అవకాశం కల్పించిందని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకొని, మీ కుటుంబ వివరాలు తెలుపగలరని విజ్ఞప్తి చేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 5 వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సర్వే సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 8978995862 కు కాల్ చేయాలని పేర్కొన్నారు.



### పిడిఎస్ బియ్యం పట్టివేత

### 30 క్వింటాలుల బియ్యం స్వాధీనం

### బియ్యం రవాణా చేస్తున్న ఇద్దరు అరెస్ట్



నడి కూడ ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండలం కంటత్మకూర్ గ్రామంలో మంగళవారం దామెర పోలీసులు పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అశోక లైలాండ్ ఆటో పోలీసులను చూసి వెనకకు తిప్పుకొని వెళ్తున్న క్రమంలో ట్రాలీ ఆటోను వెంబడించి పోలీసులు పట్టుకోగా వాహనంలో 30 క్వింటన్ల పిడిఎస్ రైస్ లభించడం జరిగింది. వాహనంలో ఉన్న తొట్టె రాజు. బోయిని కృష్ణ. ఇద్దరినీ విచారించగా చుట్టు గ్రామాలలో పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసి ఎక్కువ రేటుకు విక్రయించి జీవనం కొనసాగించేవారమని అదే క్రమంలో బియ్యం కొనుగోలు చేసి ఎక్కువ రేటుకు అమ్మడానికి వచ్చే క్రమంలో పట్టు పడడం జరిగిందని తెలిపారు వాహనం మరియు బియ్యం స్వాధీనపరచుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కొంక అశోక్ మీడియా ముఖం గా తెలిపారు.

### చికిత్స పొందుతూ వ్యక్తిమృతి

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



నెల్లికుదురు ఫిబ్రవరి18 మేజర్ న్యూస్(సూర్య) గాయాల పాలయి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు.మంగళవారంఎస్సైరమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం ఇనుగుర్తిమండలం మీట్యా తండా కు చెందినగుగులోతు రమేష్ తండ్రి హక్యఅదే తండా కు చెందిన గుగులోతు శంకర్ తండ్రి రెడ్య వీరి ఇరువురి కుటుంబాల మధ్య పాత గొడవలు ఉన్నాయనిఅన్నారు. ఫిబ్రవరి 10నఒంగోలుకు పనికి వెళ్దాం అనిరమేష్ ను శంకర్ రాత్రి సమయంలో బయటకు తీసుకువెళ్లాడని,మరుసటి రోజు ఉదయంలైన్ తండా వద్ద రక్తగాయాలతో పడి ఉండడం చూసిఎంజీఎం కి తరలించగా,పరిస్థితి విషమించడంతో హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికితరలించారని,చికిత్స చేస్తుండగా ఫిబ్రవరి 17రాత్రి మృతి చెందినట్లు తెలిపారు.మృతుని బావమరిది బానోతు ప్రవీణ్ తన బావకిందపడి మరణించాడా లేదాకొట్టడం వల్లమరణించాడా అనేఅనుమానంతో ఇచ్చిన ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ రమేష్ బాబు తెలిపారు.

### రేషన్ బియ్యం పట్టివేత



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 18(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర క్రాస్ రోడ్డు వద్ద అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ముల్కనూర్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు తెలిపిన వివరాల మేరకు వంగర క్రాస్ రోడ్ వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా కస్తూరి శివప్రసాద్ అనే వ్యక్తి దాదాపు 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని బొలెరో వాహనంలో తరలిస్తుండగా వాటిని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సాయిబాబు తెలిపారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# విలువ ఆధారిత పాల ఉత్పత్తుల పై శిక్షణ కార్యక్రమం



కెవికె ను సందర్శించిన ప్రభుత్వ స్కూల్ విద్యార్థులు

### కూరగాయలు,కోళ్ల పెంపకం పై

### విద్యార్థుల కు వివరించిన శాస్త్రవేత్తలు

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి18 మేజర్ న్యూస్ (సూర్య)పివి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం పరిధి లోని కృషి విజ్ఞాన కేంద్రంలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి వారి షెడ్యూల్ కులాల ప్రణాళికలో భాగంగా విలువ ఆధారిత పాల ఉత్పత్తుల పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో కె.వి.కె ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ రాజన్న మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారతదేశం పాల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉంది కానీ పాల ఎగుమతుల్లో మనము కేవలము 0.5% మాత్రమే చేస్తున్నాము అన్నారు.ఈ పాల ఉత్పత్తి అనేది సీజన్ పైన ఆధారపడి ఉంటుందని అన్నారు.కొన్ని సీజన్లో అధికంగానూ కొన్ని సీజన్ లో తక్కువగాను పాల ఉత్పత్తి ఉన్నప్పుడు మరియు ఇంట్రెస్ట్ ఫార్మర్స్ విలువ ఆధారిత పాల ఉత్పత్తులను కుటీర పరిశ్రమగా చేసుకొని తయారు చేసుకుంటే అధిక లాభాలను పొందవచ్చని సూచించారు.డాక్టర్ అరుణ జ్యోతి గృహ విజ్ఞాన శాస్త్రవేత్త మాట్లాడుతూ పాల యొక్క పోషక విలువలు,విలువ ఆధారిత ఉత్పత్తులైనటువంటి పన్నీరు కళాఖండు,వే ప్రోటీన్ తయారీ దాని వినియోగం గురించి రైతులకు వివరించారు.





పీఎం శ్రీ స్కూల్ విద్యార్థులు కెవికె సందర్శన

నర్సంపేట,దుగ్గొండి పీఎం శ్రీ స్కూల్స్ విద్యార్థులు ఎడ్యుకేషనల్ విజిట్ లో భాగంగా మమునూర్ కృషి విజ్ఞాన కేంద్రం సందర్శించారు.వారికి కేవి కే శాస్త్రవేత్తలు కృషి విజ్ఞాన కేంద్రం సేవలు వివరించారు. కేంద్రంలోని బయో ఫ్లాక్ చేపల పెంపకం,వెర్మికంపోస్ట్ తయారీ, ప్లాస్టిక్ మల్చింగ్ పద్ధతిలో కూరగాయల పెంపకం,అజోల్లా ఉపయోగాలు,సోలార్ డ్రయియర్ వినియోగం, పెరటిలో పెంచుకోవడానికి అనువైన కోళ్ల రకాలను, వ్యవసాయ పని ముట్ల ను ప్రత్యక్షంగా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్లు సౌమ్య,రాజు,గణేష్ సాయికిరణ్,సాయి చంద్, శుషురుత్ పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి



### పదిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 18(మేజర్ న్యూస్ సూర్య):నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రతిరోజు కామన్ డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు పెట్టాలని కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. భీమదేవరపల్లి మండలం వంగర పీవీ రంగారావు బాలికల గురుకుల విద్యాలయాన్ని మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగదిలోని బియ్యం, కూరగాయలు, పండ్లు, కోడిగుడ్లు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఆర్ ఓ ప్లాంట్ పరిశీలించి, స్వయంగా కలెక్టర్ ఆ నీటిని తాగి నాణ్యతను తనిఖీ చేశారు. నాణ్యత ప్రమాణాల మేరకే ఆహార పదార్థాలను తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యనందించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. వార్షిక పరీక్షల దృష్ట్యా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, నిత్యం చదివించాలని ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, పరీక్ష సమయంలో మానసిక ఒత్తిడికి గురి కావద్దని సూచించారు. విద్యార్థులు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారు తెలుసుకొని సంబంధిత ఉపాధ్యాయుని పర్యవేక్షణలో విద్యార్థులకు ప్రత్యేకంగా తరగతులు





నిర్వహించాలని ప్రిన్సిపల్ ఆఫ్రిన్ సుల్తానా ను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేశారు. ఇందులో డీఈఓ వాసంతి, ఎంపీడీవో వీరేశం, ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, ఎంఈఓ సునీత రాణి, వంగర ఎస్ఐ దివ్య, మండల అధికారులు, అధ్యాపక బృందం ఉన్నారు.